# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

సోమవారం 11, సెప్టెంబర్ 2023 16 పేజీలు


## రాజన్నను దర్శించుకున్న మహారాష్ట్ర అటవీ శాఖ మంత్రి



2లో...

# నిరుపయోగంగా వైకుంఠధామాలు

సంకల్పం గొప్పదే..

మృతుల్లో కుటుంబాల్లో సంతోషం లేదు

అనేక గ్రామాలలో నీట మునిగిన వైకుంఠధామాలు



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ఏ మహనీయుని మదిలో మెదిలిన ధృడ సకల్పమెమో కానీ.. మానవతకు దర్పణం పట్టే వైకుంఠధామాలు అన్ని వర్గాల ప్రజల మన్నలను పొందాయి. ఒకనాడు గ్రామాలలో స్మశాన వాటికలు, బొందల గడ్డలు అన్న పేర్లతో పిలిచే ప్రదేశాన్ని పాలక ప్రభుత్వాలు, మహత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని 12,672 గ్రామపంచాయితీలలో ఒక్కొక్క వైకుంఠధామం 12లక్షల 50వేల రూపాయల ఖర్చుతో గ్రామంలోని ప్రభుత్వ భూమిలో యుద్ధ ప్రాతిపదికన గ్రామాలలో చేపట్టిన వైకుంఠధామాలు నిర్మాణాలు చేపట్టి దాదాపు 95శాతం పూర్తి కావచ్చినవి. ఇందులో 40శాతానికి పైగా గ్రామాలలో వైకుంఠధామాల నిర్మాణం ఆయా గ్రామాల ప్రజల మనోబిష్టాలకు వ్యతిరేకంగా గ్రామాలకు సుదూర దూరంలో ఎక్కడ ప్రభుత్వ భూములు ఉంటే అక్కడ వైకుంఠధామాల నిర్మాణం చేపట్టడం జరిగింది.

2 లో..



## పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మంత్రి గంగుల

### ప్రభుత్వ డ్రైవర్స్ అసోసియేషన్, బాబు జగ్జీవన్ రామ్ కమ్యూనిట్ హాల్ నూతన భవనాలకు భూమి పూజ

**కరీంనగర్ ప్రభాతవార్త:** మహానీయులు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్‌లు ఏ కులానికో పరిమితమైన వారు కాదని, వారు ఈ దేశానికి ఆస్తి అని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ అభివృద్ధిలో భాగంగా ఆదివారం నగరంలో మేయర్ యాదగిరి సునీల్‌రావుతో కలిసి మంత్రి గంగుల కమలాకర్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. నగరంలోని అటవీశాఖ అధికారి కార్యాలయ సమీపంలో ప్రభుత్వ డ్రైవర్స్ అసోసియేషన్ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు.

2లో...



8లో...

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

## కేసీఆర్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి

### - రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

**వెల్గటూర్,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రధాత సిఎం కేసీఆర్ పాలనలో గ్రామాల అభివృద్ధి జరిగిందని రాష్ట్ర షెడ్యుల్డ్ కులాల సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్‌రావుపేట్ గ్రామంలో ప్రభుత్వం ద్వారా మంజూరైన 20 లక్షల నిధులతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదివారం శంకుస్థాపన చేశారు.



2లో...

# పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మంత్రి గంగుల

మొదటి పేజి తురువాయి..

అనంతరం 25వ డివిజన్ కిసాన్ నగర్ ప్రాంతంలోని వ్యవసాయ మార్కెట్ సమీపంలో స్థానిక కార్పొరేటర్ ఎడ్ల సరిత అశోక్, కార్పొరేటర్లు కంసాల శ్రీనివాస్, కుర్ర తిరుపతితో కలిసి 20 లక్షల సాధారణ నిధులతో బాబు జగ్జీవన్ రామ్ నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మంత్రి గంగుల కమలాకర్, మేయర్ యాదగిరి సునీల్‌రావు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. అనంతరం పలువురు దళిత సంఘ నాయకులకు మంత్రి గంగుల కమలాకర్ తన చేతుల మీదుగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నా రాజకీయ జీవితంలో మహనుభావులైన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, బాబు జగ్దీవన్ రామ్‌లు జయంతి, వర్ధంతి కార్యక్రమాలకు హాజరు కాకుండా ఉండలేదన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం భగవద్గీత, ఖురాన్, బైబిల్ లాంటి పవిత్ర గ్రంథమని, తెలంగాణ రాష్ట్రం రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారమే ఏర్పడిందన్నారు. అంబద్కేర్, జగ్జీవన్ రామ్ లాంటి గొప్ప మహనీయులు బడుగు బలహీన వర్గాల కోసం పనిచేశారని గుర్తు చేశారు. వారు తీసుకువచ్చిన ఎన్నో సంస్కరణలు నేడు సత్ఫలితాలనిస్తున్నాయని తెలిపారు. బడుగు బలహీన



వర్గాల్లో సంక్షేమం, అభివృద్ధి పథకాలతో ఆనందం ఇలాగే కొనసాగలంటే ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన కొనసాగాలని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పనిచేసేందుకు ఇంకా మా చేతులు బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డి మధు, పలువురు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా వైకుంఠధామాలు





మొదటి పేజి తురువాయి..

ఎక్కువ శాతం గ్రామాలలో వైకుంఠధామాలు కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు, మరణించిన వ్యక్తుల అంతిమ దహన సంస్కారాలకు ఉపయోగపడుతున్నప్పటికీ వందలాది గ్రామాలలో ఇప్పటికి వైకుంఠధామాలు ఒక్క మానవ మృతదేహాన్ని కూడా కణనం చేయకుండా నిరుపయోగంగా మిగిలిపోయాయి. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్, కమలాపూర్, ఇల్లందకుంట, వీణవంక మండలాల పరిధిలోని 108 గ్రామ పంచాయితీలో ఒకటి, అర తప్ప అధిక శాతం వైకుంఠధామాలు నిర్మాణాలు పూర్తి అయ్యాయి. 25కు పైగా గ్రామాలలో ఊరికి సుదూరంగా ఉండడం, వైకుంఠధామానికి ప్యాడను ఎత్తుకుని నలుగురు వ్యక్తులు నడవడానికి రహదారులు లేకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారం రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వీణవంక మండలం కొండపాక గ్రామ వాగు ఉప్పొంగి పొర్లడంతో వైకుంఠధామాలు నీట మునిగిపోయాయి. అసలే గ్రామం నుండి వైకుంఠధామానికి ప్యాడపై చనిపోయిన వ్యక్తిని ఎత్తుకుని అక్కడికి నడిచి వెళ్లడానికి సరియైన రహదారి లేదు. దానికి తోడు వర్షాలు పడడంతో వైకుంఠధామం వరద తాకిడికి కొట్టుకుపోయింది. దురదృష్టవశాత్తు కొండపాక గ్రామంలో శుక్రవారం నాడు ఇదే గ్రామానికి చెందిన జుగిటి లక్ష్మి, గోధా సమ్మక్కలు అనారోగ్య కారణాలతో ఇరువురు మృతి చెందారు. ఎక్కడ గ్రామంలో దహన సంస్కారాలకు స్థలం లేకపోవడం, వైకుంఠధామం నీటమునిగి కొట్టుకపోవడంతో, ఇతరుల భూములలో దహన సంస్కారాలు నిర్వహించుటకు గ్రామంలో అడ్డు చెప్పారు. గ్రామానికి దూరంగా ఉన్న సొంత భూములలో దహన సంస్కారాలు నిర్వహించడానికి దారులు లేక, తక్కువ సంఖ్యలో వారి కుటుంబీకులు శవాన్ని ఎత్తుకుని వరి పంట చేన్ల గెట్లపై నుండి బురదలో నడుస్తూ అష్టకష్టాలు పడి దహనం చేసే స్థలానికి చేరుకుని, దహన సంస్కారాలు నిర్వహించిన సంఘటన గ్రామస్తులను కంటతడి పెట్టించింది. కొండపాక గ్రామంలో వైకుంఠధామం ప్రజలకు ఉపయోకరంగా లేకపోవడం, వాగులో వైకుంఠధామాలు నిర్మించినందు వల్ల నీటిలో కొట్టుకుపోవడంతో గ్రామస్తులు తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ప్రభుత్వ భూమిలో గ్రామస్తులకు అనువుగా ఉండే స్థలంలో వైకుంఠధామాలు నిర్వహించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఏ దిక్కులేని.. గుంట భూమిలేని నిరుపేదలు చనిపోతే, రేపు వైకుంఠధామాలు ప్రజలకు అందుబాటులో లేకపోతే, పరిస్థితులు ఎంత హృదయ విదారకంగా ఉంటాయో ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం ప్రజల అవసరాలను గుర్తించాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. స్మశానవాటిక కొండపాకలో లేకపావడంతో ఇద్దరు మహిళలు మృతి చెందిన రోజు బలగం సినిమా పరిస్థితులు రిపీట్ అయ్యాయి. " బలరామ నర్సయో.. బలరామ నర్సయో.. వైకుంఠధామానికి దారిలేకపాయానో.. బలరామ నర్సయో అంటూ గ్రామ ప్రజలు బలగం సినిమా సీన్‌ను గుర్తు చేసుకున్నారు.



# బిఎంఎస్ వ్యూహాత్మక పోరాటాలతో ఏరియర్స్ చెల్లింపు

**కోల్‌బెల్ట్, సెప్టెంబర్10, ప్రభాతవార్త:** సింగరేణి కార్మికులకు 11వ వేతన ఒప్పందంకు సంబందించిన ఏరియర్స్‌ను తక్షణమే విడుదల చేయాలని బీఎంఎస్ వ్యూహాత్మక పోరాటాలు చేపట్టినందున ఈనెల 21న చెల్లించుటకు సింగరేణి యాజమాన్యం అంగీకరించిందని ఆ సంఘం భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ ప్రకటించారు. పట్టణంలోని బ్రాంచీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోలిండియా మాదిరిగా ఎన్‌సిడబ్ల్యూఏ కార్మికులకు 23 మాసాల ఏరియర్స్‌ను ఒకే సారి చెల్లించాలని గత కొంత కాలంగా బీఎంఎస్ సింగరేణి యాజమాన్యంపై పలు రకాల ఒత్తిడి తీసుకురావటం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా కోలిండియా కార్మికులతో పాటు సింగరేణి కార్మికులకు 11వ వేజ్‌బోర్డు ఏరియర్స్ చెల్లించాలని కొత్తకాపు లక్ష్మారెడ్డి సింగరేణి యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావటం జరిగిందని అన్నారు. బిఎంఎస్ పోరాటాల ఫలితంగా ఈనెల 21న ఏరియర్స్ ఇచ్చేందుకు సింగరేణి యాజమాన్యం ఒప్పుకుందన్నారు. అదే విధంగా గత ఆర్థిక సంవత్సరంలో సింగరేని సంస్థ ఆర్జించిన లాభాల నుండి 700 కోట్లను వాటా రూపంలో



చెల్లిస్తామని ప్రకటించిందని, నేటి వరకు తేదిని ఖరారు చేయలేదని అన్నారు. సింగరేణి కార్మికులకు లాభాల వాటా 35 శాతం చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థకు బకాయి పడిన జెన్‌కో, ట్రాన్స్‌కో సంస్థలు వెంటనే చెల్లించాలని గత కొంత కాలంగా బీఎంఎస్ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు సుజేందర్, సాంబయ్య, నర్సింగరావు, తాండ్ర మొగిలి, బోయిన వెంకటస్వామి, మారం లక్ష్మన్ పాల్గొన్నారు.

రాజన్నను దర్శించుకున్న

# మహారాష్ట్ర అటవీ శాఖ మంత్రి

మొదటి పేజి తురువాయి..



**వేములవాడ, ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని ఆదివారం మహారాష్ట్ర అటవీ శాఖ మంత్రి సుధీర్ మునిగంటి వార్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వేములవాడకు చేరుకున్న ఆయనకు బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామక్రిష్ణ ఆధ్వర్యంఓల పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. స్వామివారికి మొక్కులు చెల్లించుకొని గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కల్యాణ మండలంలో అర్చకులు వేద ఆశీర్వచనం ఇవ్వగా ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్ స్వామివారిని తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, పట్టణ అధ్యక్షులు సంతోష్ బాబు, రాష్ట్ర కౌన్సెల్ సభ్యులు గోపు బాలరాజు, బిజెపి నాయకులు, కార్యకర్తలున్నారు.

కేసీఆర్ పాలనలోనే

# గ్రామాల అభివృద్ధి

మొదటి పేజి తురువాయి..



అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రజలకు పరిపాలన మరింత చేరువ చేయాలన్న సమున్నత లక్ష్యంతో సిఎం కెసిఆర్ చిన్న గ్రామ పంచాయతీలు, చిన్న మండలాలు, ఏర్పాటు చేశారని తెలిపారు. గత పాలకుల తీవ్ర నిర్లక్ష్యంతో గ్రామ పంచాయతీల్లో కనీసం మౌలిక సదుపాయాలు కరువయ్యాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత పల్లెప్రగతి కార్యక్రమం ద్వారా గ్రామ పంచాయతీలకు నిధులు అందజేస్తూ సరికొత్త విప్లవానికి సిఎం కెసిఆర్ నాంది పలికారని అన్నారు. మెడారం రిజర్వాయర్ నుండి గ్రావిటీ ద్వారా వెల్గటూర్ మండలంలోని 13 గ్రామాలకు సాగునీరు అందించే దిశగా 17 వేల కోట్ల రూపాయలతో నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. కిషన్‌రావుపేట నుంచి సంకెనపల్లి వరకు బీటిరోడ్డు మంజూరు చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. మరోసారి బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. అంతకుముందు మంత్రి కొప్పులకు మహిళలు కోలాటాలు, మంగళరుతూలు, డప్పు, చప్పుల్లతో స్వాగతం పలికారు. అనంతరం గ్రామ కూడలిలో ఉన్న అంబ్కేదర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్, బోగె రాజయ్య, చల్లురి రామచంద్రంగౌడ్, జుపాక కుమార్, తిరుమల చారి, నైనల అజయ్, నైనాల మల్లారెడ్డి, పుదరి రాజేంధర్, అలుగునురి సతీష్, బొగె ప్రేంసాగర్, గౌరు తిరుపతి, పులి ఎల్లయ్య, గౌరు సతీష్, తాళ్లపెల్లి సతీష్, ఎట్టెం నర్సయ్య, కల్లు నారాయణ, తరాల తిరుపతి, తరాల చంద్రయ్య, మాచెర్ల రాజేంధర్, అన్నమనేని వెంకటేశ్వర్లు, పిట్టల వీరేశం, తరాల ఇరమ్మ, మహిళలు పాల్గొన్నారు.

# కుల సంఘ భవనాలు ఆత్మ గౌరవ ప్రతికలు

**- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల అర్బన్ మండలం హస్నాబాద్ గ్రామంలో రూ.5 లక్షలతో నిర్మించిన పద్మనాయక వెలమ సంక్షేమ సంఘాన్ని ప్రారంభించి అనంతరం రూ.3 లక్షలతో గౌడ సంఘ అదనపు పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపిన వెలమ,గౌడ సంఘ సభ్యులు.కుల సంఘ భవనాలు ఆత్మ గౌరవ ప్రతికలు అని అన్నారు.ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్. జగిత్యాల అర్బన్ మండలం హస్నాబాద్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గంలో ప్రతి కుల సంఘాల భవనానికి మంజూరు చేయడం జరిగిందని అన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో కుల సంఘాలను కులవృత్తులను విస్మరించారు.హస్నాబాద్ గ్రామంలో 169 మంది బిడి కార్మికులకు బిడి పెన్షన్ వస్తుందని ఇప్పటి వరకు ఒక్కొక్కరి ఖాతాలో రూ.1.70 లక్షలు జమ అయ్యాయని అన్నారు.గ్రామంలో ముగ్గురు రైతులు వివిధ కారణాలతో మరణిస్తే ఒక్కొక్క కుటుంబానికి రూ.5 లక్షలు మంజూరు అయ్యాయని అన్నారు.రాబోయే ఎన్నికల్లో కులమత ప్రస్తావన ఉండదని,ఉన్నత విద్య ద్వారానే సమాజంలో గౌరవం ఏర్పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మహేష్,కెడిసిసి జిల్లా మెంబర్ ముప్పల రాంచందర్‌రావు,మండల పార్టీ అధ్యక్షులు సురేందర్‌రావు,సీనియర్ నాయకులు దావ సురేష్,సర్పంచ్ లక్ష్మణ్‌రావు,ఎంపిటిసి దమ్మ మల్లారెడ్డి,వెలమ సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర రావు,వేణు గోపాల్‌రావు,గ్రామ వెలమ సంఘం అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి మలహాల్ రావు,అజిత్‌రావు,ఉప అధ్యక్షులు భీమా రావు,రత్నాకర్‌రావు,గౌడ సంఘం అధ్యక్షులు సుదర్శన్,మాజీ అధ్యక్షులు వెంకట్‌రాజంగౌడ్, పార్టీ గ్రామ శాఖ వెంకటేష్,ఏఈ రాజమల్లయ్య, ఎంపివో సలీమ్,మండల యూత్ అధ్యక్షులు శేఖర్,నాయకులు,సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వామ్మో కళ్ల కలకలు

**-ఇంటింటా వ్యాపిస్తున్న కళ్ల కలకల వైరస్**

గంభీరావుపేట, ప్రభాతవార్త:

కళ్ల కలకలతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. గంభీరావుపేట మండలంలో కళ్ల కలకలు ఇంటింటా వ్యాపిస్తున్నాయి. కండ్లు ఎర్రబడి, కళ్ల నుంచి నీరు కారడంతో ప్రజలు ఆస్పత్రుల వైపు పరుగులు తీస్తున్నారు. గత కొద్ది రోజులుగా కళ్ల కలకలు ఇంటింటా వ్యాపిస్తున్నాయి. ఇంట్లో ఒక్కరికి వస్తే చాలు ఇంటిలోని వారందరికి వైరస్‌లా వ్యాప్తి చెందుతున్నాయి. కళ్ల కలకతో కండ్లు మంట మండడంతో పలువురు భయట తిరుగలేక పోతున్నారు. విధిలేని పరిస్థితిలో భయటకు రావల్సి వస్తే నల్లటి అద్దాలు పెట్టుకుని తమ పనులు చేసుకుంటున్నారు. కళ్ల కలక లక్షణాలు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు సృజన్ వివరించారు. కళ్లలో నొప్పి, మంట, దురద రావడం కళ్లు ఎర్రగా మారడం, కళ్ల నుంచి తరచుగా నీరు కారడం, కళ్లు వాపు రావడం, నిద్ర లేచిన తర్వాత కనురెప్ప అతుక్కుపోవడం, ఎక్కవ వెలుగు చూడలేకపోవడం కళ్ల కలకల లక్షణాలుగా వివరించారు. నిర్లక్ష్యం వహిస్తే కళ్ల నుంచి చీము కారడం కూడా జరుగుతుందన్నారు. కళ్ల కలకలు వచ్చిన వారు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి రావాలని కోరారు.



### కళ్లకలకకు అందుబాటులో మందులు

### -సూపరిండెంట్ శ్రీనివాస్

కళ్లకలకపై స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి సూపరిండెంట్ ఎ.వి. శ్రీనివాస్‌ను వివరణ కోరగా వైరస్ ఇన్‌ఫెక్షన్ మూలంగా వ్యాపిస్తున్న కళ్లకలకపై ఎవ్వరు భయందోళన చెందవద్దని అన్నారు. వాటికి సంబంధించిన మందులు స్థానిక ఆస్పత్రిలో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. కళ్లకలక లక్షణాలు కనిపించిన పక్షంలో కళ్లు నలపొద్దని, కళ్లపై చేతులు పెట్టకూడదని వివరించారు. శుభ్రమైన టిష్యూ కాగితం, చేతి గుడ్డతో కళ్లను తరుచూ తుడుచుకోవాలని, నల్లటి అద్దాలు వాడినచో ఉపశమనం కల్గుతుందని పేర్కొన్నారు. కంటి సమస్యలు రాకుండా వైద్యులు సూచించిన యాంటిబైటిక్స్ చుక్కల మందులనే వాడాలని కోరారు. వేడిచేసి చలార్చిన నీటితో కళ్లను శుభ్రం చేసుకోవాలని, కాంటాక్ట్ లెన్స్ వాడేవారు కొద్ది రోజులు వాడకూడదని సూచించారు. ఎవ్వరికైన కళ్లు ఎర్రబడిన, కళ్లు దురుదగా ఉన్న ఆస్పత్రిలోని వైద్యులను సంప్రదించాలన్నారు.

# నేతన్నలకు కొండంత ధీమా సిఎం కెసిఆర్

**- శాసన మండలి సభ్యులు ఎల్.రమణ,**

**-రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

దేశంలో నేతన్నలను కడుపు పెట్టుకొని కాపాడుతుంది సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ అని శాసన మండలి సభ్యులు ఎల్.రమణ, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం గోదావరిఖని పట్టణం రాజ్యలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో పద్మశాలి ఆత్మీయ సమ్మేళనంలో శాసన మండలి సభ్యులు ఎల్.రమణతో కలిసి ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ అన్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లా డుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి కెసిఆర్ పద్మశాలీల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. దేశ స్వాతంత్రం అనంతరం దేశంలో ఏ రాష్ట్రంలో నేత్నలను పట్టించుకోలేదని, తెలంగాణ ప్రభుత్వం నేత కార్మికులకు ఆసరా పథకం, నేత బీమా అందిస్తుందని అన్నారు. నేత కార్మికులకు పని కల్పించాలని ఆర్థికంగా, ఆదుకోవాలని బతుకమ్మ చీరల తయారీకి నేత కార్మికులకు అందించడం జరిగిందని అన్నారు. అలాంటి సిఎం కెసిఆర్‌కు అందరూ అండగా నిలిచి, మరోసారి బిఆర్ఎస్ అధికారంలోకి తీసుకు రావాలని, రామగుండంలో తనకు మరో అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కౌశిక హరి, అడ్డాల రామస్వామి, బొడ్డు రవీందర్, నూతి తిరుపతి, కార్పొరేటర్ బాలరాజ్‌కుమార్, పద్మశాలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.



# ఏరియర్స్ ఒకేసారి చెల్లిస్తామని ప్రకటించిన యాజమాన్యంకు కృతజ్ఞతలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణిలో 11వ వేజ్‌బోర్డు ఏరియర్స్ ఒకే దఫా కార్మికులకు చెల్లించాలని మూడు దశలుగా ఎఐటియుసి పోరాటాలు చేస్తే ఎట్టకేలకు యాజమాన్యం దిగి వచ్చి ఈ నెల 21వ తేదీన చెల్లించడానికి నిర్ణయించినందుకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కె.స్వామి ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన ఎఐటియుసి కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎఐటియుసి పోరాటాల వల్ల ఏరియర్ చెల్లింపు ప్రకటన వచ్చిందని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు రంగు శ్రీనివాస్, ఎస్.వెంకట రెడ్డి, ఎం.ఎ.గౌస్, గుర్రం




ప్రభుదాస్, తాని రాజబాబు, ఆకునూరి శంకరయ్య, దొంత సాయన్న, గోషిక మోహన్, ప్రీతం, సూర్య, సిరిసిల్ల మల్లేష్,చీకటి అంజయ్య, నూకల మొండయ్య, చెప్యాల భాస్కర్, బిట్టి వెంకటేశ్వర్లు, సిరిసిల్ల మల్లేష్, పడాల కనకనరాజు తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు



# పేకాట రాయుళ్ల పట్టివేత

**-ఐదు సెల్‌ఫోన్లు -70వేల నగదు స్వాధీనం**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామ శివారులో ఇటికబట్టి శ్రీను బట్టి వద్ద ఆదివారం పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేష్ తెలిపారు. పేకాట ఆడుతున్న మండల కేంద్రానికి చెందిన గుర్రం నాగరాజు, జంగ కాశీరాం, గడ్డమీది బిక్షపతి, నర్సింగపురం శ్రీనివాస్, చింత దేవేందర్‌ల నుండి ఐదు సెల్‌ఫోన్లు, 70వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. వారిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు సిబ్బందితో కలిసి వారిని పట్టుకున్నట్లు తెలిపారు.

# గుడుంబా పట్టివేత

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ రూరల్ మండల పరిధిలో నిషేధిత గుడుంబా విక్రయిస్తున్న వ్యక్తిని రూరల్ ఎస్ఐ మారుతి ఆధ్వర్యంలో ఆదివారం అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోనరావుపేట మండలం పట్టిమల్ల గ్రామానికి చెందిన దొక్కా నారాయణ అనే వ్యక్తి ప్రభుత్వ నిషేధిత గుడుంబాని కలిగి ఉన్నాడనే సమాచారం మేరకు ఎస్ఐ మారుతి సిబ్బంది వ్యక్తిని అదుపులోకి తీసుకొని, అతని వద్ద నుంచి 33 గుడుంబా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

# చిగురుమామిడి మండల యాదవ సంఘ అధ్యక్షుడిగా ముక్కెర సదానందం

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమూమిడి మండల గొల్ల, కుర్మ యాదవ సంఘ అధ్యక్షులుగా చిగురు మామిడి గ్రామానికి చెందిన ముక్కెర సదానందంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల నిర్వాహకులు తెలిపారు. ఆదివారం రోజున సంఘ భవన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల నూతన కమిటీ వేసినట్లు వారు తెలిపారు. ఇందులో ప్రధాన కార్యదర్శులు పీరాల రవీందర్, మర్రి రాజు, ఉపాధ్యక్షులు పోతరవేని నర్సయ్య, చందబోయియిన కుమారస్వామి, చందబోయిన సంపత్, కోశాధికారిగా ఆసరి శ్రీనివాస్, కార్యదర్శులుగా పోతరవేని మహేందర్, ములుపాల తిరుపతి, పెద్ది వీరయ్య, ప్రచార కార్యదర్శులుగా దానవేని అనిల్ కుమార్, చందబోయిన మల్లయ్యలతో బాటుగా అయిదుగురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకోగా గౌరవ అధ్యక్షులుగా కత్తుల రమేష్‌ను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు ముక్కెర సదానందం మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా అధ్యక్ష హోదా కల్పించిన గొల్ల, కుర్మ యాదవ సంఘ కుల బాంధవుల అందరికి కృతజ్ఞతలు తెలిపాడు.

# చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తాం

కోరుట్ల, ప్రభాతవార్త

వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు వీరవనిత చాకలి ఐలమ్మ అని కోరుట్ల ఎమెమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. పట్టణంలోని ఝాన్సీ రోడ్ ప్రాంతంలోని చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను మున్సిపల్ పక్షాన ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం జరిగిన రైతాంగ పోరాటం చేశారన్నారు. అలాగే బీజేపీ కోరుట్ల నియోజకవర్గ నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్ చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య, వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



# మానకొండూర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రాపాక ప్రవీణ్ దరఖాస్తు

మానకొండూర్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 10 :



మానకొండూర్ నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బీజేపీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ హైదరాబాద్‌లోని నాంపల్లి బీజేపీ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేశారు. మానకొండూర్ అసెంబ్లీ నియోజకవర్గం బీజేపీఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పిస్తే బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రసమయి బాలకిషన్‌పై పోటీ చేయడానికి సిద్ధమన్నారు. ఏబీవీపీ విద్యార్థి నేతగా 2010నుండి 2016వరకు మానకొండూర్ కన్వీనర్‌గా, మానకొండూర్ కన్వీనర్‌గా, తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా సేవలందించానని తెలిపారు. అనంతరం 2016లో బీజేపీ పార్టీలో చేరి బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడిగా, మండల పార్టీ ప్రధాన కార్యదర్శిగా ప్రస్తుతం బీజేపీ మండల అధ్యక్షుడిగా పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నానని రాపాక ప్రవీణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గీత కార్మిక సెల్ జిల్లా కన్వీనర్ పూదరి రమణగౌడ్, లక్ష్మణాచారి, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కూన మహేష్‌ముదిరాజ్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి వంగల ఆంజనేయులు, మండల ఉపాధ్యక్షుడు కంది రాజిరెడ్డి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు మార్కొండ రమేష్‌పటేల్, ప్రధాన కార్యదర్శి ఎదులపురం అశ్వన్‌తేజ, కార్యదర్శి ఆసరి రమేష్‌యాదవ్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి మర్రి అంజి, నాయకులు బల్ల అంజిముదిరాజ్, హరాకాంతం అనిల్‌రెడ్డి పాల్గొన్నారు.

## మానకొండూర్‌లో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 10 :

మహిళలోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి వేడుకలను ఆదివారం మానకొండూర్ మండల కేంద్రంలో రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శాతరాజు యాదగిరి, మండల రజక సంఘం ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానకొండూర్ జడ్పీటీసీ శేఖర్‌గౌడ్ పాల్గొని మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాటి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెపి, మహిళలోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ భావితరాలకు పోరాట స్ఫూర్తి ఆమె ఆశయసాధన కోసం ప్రతిఒక్కరు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పృథ్వీరాజ్, పిట్టల మధు, రజక సంఘం అధ్యక్షుడు దండు రాములు, రజక సంఘం జిల్లా నాయకులు కొత్తకొండ నాగయ్య, కొత్తకొండ శంకర్, రాయికంటి శ్రీనివాస్, రాయికంటి కుమార్, అంతగిరి పోచయ్య, అంతగిరి సంపత్, శాతరాజు వీరభద్రయ్య, శాతరాజు శ్రీనివాస్, ముక్కెర సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి వేడుకలు ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. వర్ధంతిని పురస్కరించుకుని ఐలమ్మ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల రజక సంఘం అధ్యక్షులు గుండారం మహేందర్ ఆధ్యర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్టాడుతూ భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ తెగువకు చాటి చెప్పి ప్రపంచ మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన వీర వనితని కొనియాడారు. సాయుధ పోరాటంలో నిప్పు కనికగా నిలిచిన ఐలమ్మ ఆశయాలను ప్రతీ ఒక్కరు సాధించాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుడెపు రవి, గ్రామ రజక సంఘం అధ్యక్షుడు బిక్షపతి, ఉపాధ్యక్షుడు కర్రోల్ల పోచయ్య, నాయకులు రాజు, పెద్దమైసన్నగారి రాములు, చిన్నమైసన్నగారి నరుసయ్య, దేవయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు. మండలంలోని సముద్రలింగాపరం గ్రామంలో ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## మానకొండూర్‌లో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 10 :



మహిళలోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి వేడుకలను ఆదివారం మానకొండూర్ మండల కేంద్రంలో రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శాతరాజు యాదగిరి, మండల రజక సంఘం ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానకొండూర్ జడ్పీటీసీ శేఖర్‌గౌడ్ పాల్గొని మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాటి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెపి, మహిళలోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ భావితరాలకు పోరాట స్ఫూర్తి ఆమె ఆశయసాధన కోసం ప్రతిఒక్కరు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పృథ్వీరాజ్, పిట్టల మధు, రజక సంఘం అధ్యక్షుడు దండు రాములు, రజక సంఘం జిల్లా నాయకులు కొత్తకొండ నాగయ్య, కొత్తకొండ శంకర్, రాయికంటి శ్రీనివాస్, రాయికంటి కుమార్, అంతగిరి పోచయ్య, అంతగిరి సంపత్, శాతరాజు వీరభద్రయ్య, శాతరాజు శ్రీనివాస్, ముక్కెర సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ

మానకొండూర్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 10 :

తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని, ఆమె ఆశయాలను కొనసాగించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి అన్నారు. ఆదివారం మానకొండూర్ మండల కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ముక్కెర సతీష్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 38వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొరలను ఎదిరిస్తూ గన్నేవాడిని భూమి అనే నినాధంలో పోరాటం చేపట్టి గొప్ప వీరవనిత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువజన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్



దుబ్బాక రమేష్, నియోజకవర్గ ఇంచార్జ్ కాల్వ మధుబాబు, మానకొండూర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాలువ కిషన్, మానకొండూర్ ఉపాధ్యక్షుడు కుమారస్వామి, కార్యదర్శులు నడిరోడ్డు శంకర్, బొడ్డు నరేష్, బొడ్డు ఐలయ్య, కార్యదర్శి పాండవుల కనకరాజు, కోశాధికారి, వేల్పుగొండ సంపత్, ప్రధాన కార్యదర్శి తిరుపతి, కాల్వ రవి పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## గోవిందరాజుల స్వామి సేవలో ఆది శ్రీనివాస్

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం సనుగుల శ్రీ గోవింద రాజుల స్వామిని ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు ఆది శ్రీనివాస్‌కు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు. ఆది శ్రీనివాస్ సనుగుల శ్రీగోవింద రాజుల స్వామి వారిని ఇలవేల్పుగా కొలుస్తారు. ఆది శ్రీనివాస్ వెంట స్థానిక నాయకులు ఎగోలపు శ్రీనివాస్, అంజయ్య, బొల్లిపల్లి నాగయ్య, చిరంజీవి, నాగరాజు, సురేందర్ రావు తదితరులున్నారు.

## పాలసీ కుటుంబాలకు శ్రీరామ్ లైఫ్ అండగా భీమా రూ.10లక్షల 94వేలు చెక్కుల అందజేత

మానకొండూర్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 10 :



మానకొండూర్ మండల పరిధిలోని ముంజంపల్లి గ్రామానికి చెందిన ఉప్పరి రవి, శంకరపట్నం మండల కేంద్రానికి చెందిన ఎండి.రఫీ, మండల పరిధిలోని ఎరడపల్లి గ్రామానికి చెందిన బోయిని సమ్మయ్య శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో పాలసీ తీసుకున్నారు. ముగ్గురు వివిధ కారణాలతో ఇటీవల మృతిచెందారు. మృతిచెందిన ముగ్గురిని నామిని అయిన ఉప్పరి శ్రీలత రూ.6లక్షల 39వేలు, ఎండి.హలీమా రూ.3.13.750, బోయిని వేణుకు రూ.1.42.089రూపాయల చెక్కులను బాధిత కుటుంబ సభ్యుల ఇంటివద్దకు వెళ్లి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన రూ.10లక్షల 94వేల 841రూపాయల చెక్కులను ఆయా గ్రామాల సర్పంచ్‌లు రంజిత్‌రావు, బండారు స్వప్నతిరుపతి, ఎంపీటీసీ సంపత్, గంగిపల్లి గ్రామ ఉపసర్పంచ్ తాళ్లపల్లి సంపత్‌ల చేతులమీదుగా ఆదివారం అందజేశారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారికి మృతుల కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం అట్ల.సురేష్, డీఎం సతీష్‌చందా, కరీంనగర్ బ్రాంచ్ మేనేజర్ గుర్రం శివకుమార్, డీఓ జంగిలి.సంపత్, ఎస్ఓ సుమ, రాజయ్య, పరుశురాములు, డీఓ రుద్రవరం బాబు, బీడీఈ కుమార్, నాగరాజు, సారగ్,, అనిల్, మనోహర్ పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో ఘనంగా చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి వేడుకలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి వేడుకలు

సందర్భంగా గొల్లపల్లి పట్టణ రజక అధ్యక్షులు సాతల్ల లక్ష్మణ్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ ముస్కు నిశాంత్‌రెడ్డి మాట్లాడుతూ చాకలి ఐలమ్మ మహిళా శక్తికి ప్రతీక అని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చేసి, వీర వనితగా చరిత్రలో నిలిచిపోయారని, అటువంటి వీరవనితను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సంఘ సేవకురాలుగా, భూమి కోసం, భుక్తి కోసం, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శిం చిన పోరాటపటిమ స్ఫూర్తిదాయకం అని, ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిగా నిలిచారని, ఆమె ఆశయాలను, నేటి తరం వారు కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఆవుల సత్యం, ఎఎంసి వైస్ చైర్మన్ కనుకుంట్ల లింగారెడ్డి, ఉప సర్పంచ్ మారం రాజశేఖర్, మాజీ ఎఎంసి చైర్మన్ ముస్కు లింగారెడ్డి, వార్డు సభ్యులు సిరికొండ తిరుపతి, జనప వెంకటేష్, ఎఎంసి డైరెక్టర్ జెరిపోతుల నరేష్, బిఆర్ఎస్ నాయకులు బోనగిరి మల్లారెడ్డి, బోజనపు శ్రీనివాస్, మ్యాదరి రమేష్, రత్నం జనప శ్రీనివాస్, చెవులమద్ది విక్రమ్, బొల్లారపు దనంజయ్, ఎమ్మార్పిఎస్ నాయకులు గంగాధర నరేష్, సాతల్ల మహేష్, ఒడ్నాల లక్ష్మణ్, సాతల్ల గణేష్, సాతల్ల సిద్దు, రజకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కరుడా జగన్ అజ్ఞానాన్ని తొలగించు ... రాజ్యాంగ విలువలను కాపాడు

**- ఎపి సిఎంకు బుద్ధి ప్రసాదించు**

**- టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ మహంకాళి రాజన్న**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

భారతీయులకు ఒక రాజ్యాంగం అవసరమని శ్రమించి ఒక గొప్ప రాజ్యాంగాన్ని భారతావనికి అప్పగిస్తే అజ్ఞానుడైన ఆంధ్రప్రదేశ్ సిఎం జగన్‌రెడ్డి రాజ్యాంగ విరుద్ధ పనులు చేపడుతున్నాడని బుద్ధి ప్రసాదించాలని టిడిపి జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జీ మహంకాళి రాజన్న అంబేద్కర్‌ను కోరారు. ఆదివారం స్థానిక తహశీల్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజన్న మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాజ్యాంగముపై ప్రమాణం చేసి సిఎం అయ్యాడన్నారు. అదే రాజ్యాంగం ప్రకారం పాలన చేయాల్సి ఉండగా రాజ్యాంగంకు విరుద్దంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేశాడన్నారు. జగన్మోహన్‌రెడ్డి సిఎంగా పిచ్చిపిచ్చిగా వ్యవహరిస్తున్నాడని రాజ్యాంగం విలువలను తుంగలో తొక్కుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ముఖ్యమంత్రులతో ప్రజాస్వామ్యానికి ముప్పు వాటిల్లుతుందని మచ్చలేని నాయకుడైన చంద్రబాబును అవస్థల పాలు చేస్తున్న జగన్మోహన్‌రెడ్డికి బుద్ధి ప్రసాదించి రాజ్యాంగ విలువలను కాపాడాలంటూ వినతి



పత్రంలో మహంకాళి రాజన్న కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ సోమ నారాయణరెడ్డి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ అక్కినపెల్లి కాశీనాథం, నాయకులు బత్తుల కొండయ్యయాదవ్, కోయ బాలకృష్ణ, డి.గంగాధర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలి

**- సంక్షేమ బోర్డుతో నియామకాలను చేపట్టాలి**

**- రాష్ట్ర అధ్యక్షులు దుర్గం శ్రీనివాస్**

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ఔట్‌సోర్సింగ్ విధానాన్ని, ఏజెన్సీలను రద్దు చేయాలని తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్టు ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దుర్గం శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పాత బస్టాండ్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ప్రస్తుతం అమల్లో ఉన్న ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనాలను అందించాలన్న సుప్రీంకోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలన్నారు. ఔట్‌సోర్సింగ్ విధానంలో కార్మికుల దోపిడికి గురవుతున్నారని వెంటనే ఔట్‌సోర్సింగ్ వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసి ప్రభుత్వమే నేరుగా నియామకాలను చేపట్టాలని కోరారు. అదే బోర్డు ద్వారా వేతనాలను చెల్లించాలని, ఈపిఎఫ్, ఈఎస్ఐ చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి సుభాష్, రాష్ట్ర ఐసియు ప్రతినిధి కిరణ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కల్లెద సుధాకర్, జిల్లా అధ్యక్షులు రాజీవ్, పవన్, మోహనకృష్ణ, సాయిరాం, విజయ్, మహేష్, భాగ్యమ్మ, విక్రమ్, చలంలు ఉన్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులు నూతన కమిటీని ఎన్నుకున్నారు.

## జగిత్యాల బిజెపి టికెట్ కోసం ధరఖాస్తు చేసుకున్న నరేంద్రపన్నీరు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల నియోజకవర్గ బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుటకు అవకాశం ఇవ్వాలని హైదరాబాద్‌లోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ధరఖాస్తు అందజేసిన గల్ఫ్ జెఎసి నాయకులు, తెలంగాణ బిజెపి ఎన్నారై సెల్ గల్ఫ్ మిడిల్ ఈస్ట్ కన్వీనర్ నరేంద్రపన్నీరు. జగిత్యాల స్థానికుడు, బాల్యకాలం నుండి ఆర్ఎస్ఎస్ స్వయం సేవకుడు. విద్యార్థి పరిషతలో పనిచేసిన విద్యార్థి నాయకుడు, తెలంగాణ బిజెపి ఎన్నారై సెల్ గల్ఫ్, మిడిల్ ఈస్ట్ కన్వీనర్, భారతీయ జనాతాపార్టీని గల్ఫ్ దేశాలలో ఉన్న తెలంగాణ కార్మికులను కార్యకర్తలను సమన్వయం చేస్తూ పార్టీ అభివృద్ధిలో భాగమై సమన్వయం చేస్తూ పార్టీ అభివృద్ధిలో భాగమై అంకితభావంతో గత 30 సంవత్సరాల నుండి పార్టీలో ఉంటూ పార్టీకే జీవితం అంకితం చేసిన జగిత్యాల ముద్దు బిడ్డ నరేంద్ర పన్నీరుకు గల్ఫ్ పక్షాన గల్ఫ్ కార్మికుల కోసం జగిత్యాల అసెంబ్లీ టికెట్ ఇచ్చి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చేది బిజెపి ప్రభుత్వమేనని, గల్ఫ్ కార్మికుల చిరకాల స్వప్నం ఎన్నారై సెల్, గల్ఫ్ బోర్డు బిజెపితోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిజెపి నాయకులు



వసంకాయల కార్తిక్, పిట్ల రాజు, బీర్‌పూర్ మండల ఓబిసి అధ్యక్షుడు, బసవరాజుల సంతోష్, మండల ఉపాధ్యాక్షుడు గోస్కుల రాకేష్, శ్రీనివాస్ రాజ్, గల్ఫ్ జెఎసి నాయకులు, ఎన్నారై సెల్, నాయకులు, కార్య కర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

కొడిమ్యాల,ప్రభాతవార్త :

కొడిమ్యాల మండలంలోని అంగన్వాడీ బజార్లో మండల రజక సంఘం ఆధ్వర్యంలో చిత్రాపటానికి పూలమాలవేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి మహిళా చైతన్యానికి ప్రతీక అని, కొనియాడారు. నాయకులు ఏలేటి నరసింహారెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు, వైస్ ఎంపిపి ప్రసాద్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పులి వెంకటేష్‌గౌడ్, రజక సంఘ పట్టణ అధ్యక్షులు పొనం రాజాం, శంకరయ్య, రజక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## తిరుగుబాటుకు చిరునామా చాకలి ఐలమ్మ

**-బిఎస్పీ ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జీ నక్క విజయ్‌కుమార్**

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జీ నక్క విజయ్‌కుమార్ హాజరై ఆదివారం చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నక్క విజయ్‌కుమార్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ చేసిన త్యాగ ఫలితమే ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పడటానికి కారణమని, రజకారుల రాక్షస పాలనను తిప్పికొట్టిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకొని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తన పదవిని వదిలి బహుజన రాజ్యస్థాపనకు తన వంతుగా కృషి చేస్తున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్‌పార్టీ నియోజకవర్గ జనరల్ సెక్రటరీ నక్క గంగాధర్, ఎస్ఎస్‌యు జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అజయ్, గొల్లపల్లి మండల జనరల్ సెక్రెటరీ శ్యామల శ్రీకాంత్, జగదేవ్‌పేట్ గ్రామ అధ్యక్షులు బచ్చల శైలేందర్, దట్నూర్ గ్రామ అధ్యక్షులు పోసెట్టి బచ్చల స్వామి, నాగరాజు, నలువాల బక్కయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్,మంత్రి కొప్పుల,ఎంపి వెంకటేష్ నేతల చిత్రపటానికి పాలాభిషేకం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని అంబ్కేదర్ యువజన సంఘం అభివృద్ధికై సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ రూ.5 లక్షల ప్రొసిడింగ్ చెక్ అందించిన సందర్భంగా ఆదివారం రోజున అంబ్కేదర్ యువజన సంఘ నాయకులు సభ్యుల ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్, మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎంపి వెంకటేష్‌నేతల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్ ఎంపిపి ఆవుల సత్యం పాల్గొని అభినందనలు తెలిపారు.

## గడప గడపకు కాంగ్రెస్ పార్టీ

గోదావరిఖని, ప్రభాతవార్త.



హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా యాత్ర చైర్మన్ కార్పొరేటర్ ముస్తాఫా, రామగుండం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఇంటింటికి తిరుగుతూ ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం ప్రజల సేవల కోసం నిరంతరం తాను ముందుంటానని, తనకు ఈ సారి అవకాశం కల్పించి అసెంబ్లీకి పంపాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మకు ఘన నివాళులు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను మెట్‌పల్లి డివిజన్ కేంద్రంతో పాటు మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద చాకలి ఐలమ్మ విగ్రహానికి రజక సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పూలమాలలు వేసి ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. అలాగే బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, కోరుట్ల నియోజకవర్గ బిజెపి నాయకుడు సురభి నవీన్‌కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొమొరెడ్డి కరంచంద్‌లు పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన మహిళా చాకలి ఐలమ్మ అని భూమి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, బిసిసెల్ టౌన్ అధ్యక్షుడు పిప్పెర శేఖర్, కో ఆప్షన్ సభ్యుడు మార్గం గంగాధర్, కౌన్సిలర్లు మన్నెఖాన్, కిషోర్, పురుషోత్తం, నర్సాగౌడ్, పూదరి సుధకర్, వన్నెల శశి, శ్రీను, లక్ష్మణ్,నర్సయ్య, 4 రజక సంఘాల సభ్యులు, బిఆర్ఎస్, బిజెపి, కాం గ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి మండలంలో...

తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మెట్‌పల్లి మండలంలోని ఆత్మనగర్‌లో రజక యువజన కమిటి ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి ఆదివారం పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జరుపుల శ్రీనివాస్, ఉపసర్పంచ్ చిలివేరి విజయ్, గ్రామాభివృద్ధి కమిటి అధ్యక్షుడు మైసారెడ్డి, రజక కమిటి అధ్యక్షుడు బింగిసారపు రాజేందర్, రాజు, సురేష్, దినేష్, రాకేష్, కుల సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నంలో...

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ చౌరస్తాలో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి తెలంగాణ జన సమితి మండల



అధ్యక్షుడు కంతి రమేష్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిజెఎస్ నాయకులు కళాల ప్రవీణ్, తిరుపతిచారి, లింగారెడ్డి, కొక్కు ప్రవీణ్, అంగరి మల్లేష్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్‌లో....

తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మల్లాపూర్ మండల కేంద్రంలోని చాకలి సంఘ సభ్యుల ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి ఆదివారం ప్రజాప్రతినిధులు, నాయకులు ఆదివారం పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ ఎంపిటిసి ఆకుతోట రాజేష్, ప్రెస్‌క్లబ్ జిల్లా కార్యదర్శి రుద్ర రాంప్రసాద్, పద్మశాలి సంఘ అధ్యక్షుడు సిరిపురం రవీందర్, మోర సతీష్, రజక సంఘ అధ్యక్షుడు వేములవాడ లక్ష్మీనర్సయ్య, సందగిరి పెద్దరాజం, ధనకంటి స్వామి, నర్సయ్య, వెంకటలక్ష్మి, చందనగిరి రాజు, రాజమణి, సునీల్, సోమరాజు, తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ కార్మికుల కార్పొరేషన్ 500కోట్ల నిధులతో ఏర్పాటు చేయాలి

**-సిఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత చెన్నమనేని శ్రీనివాసరావు**

మల్లాపూర్ - ప్రభాతవార్త :

రాష్ట్రంలో గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సిఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత చెన్నమనేని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మల్లాపూర్ మండల కేంద్రంలోని భరతమాత కూడలి వద్ద చెన్నమనేని శ్రీనివాసరావు, గల్ఫ్ జెఏసి అధ్యక్షుడు గుగ్గిల్ల రవిగౌడ్, చెరుకు రైతు ఉద్యమకారుడు మామిడి నారాయణరెడ్డిలతో గల్ఫ్ బాధితుల వందరోజుల దీక్ష గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి రూ.500కోట్ల నిధులు కేటాయించాలన్నారు. టిఆర్ఎస్ ఎన్నికల ప్రచార ప్రణాళికలో గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ఇచ్చిన హామీలను ఇప్పటి వరకు నెరవేర్చకపోవడం దారుణమన్నారు. గత ఎనిమిదిన్నర సం.ల పాలనలో 1800 మంది తెలంగాణ వలస కూలీలు గల్ఫ్‌దేశాలలో మృతి చెందారని ఇందుకు శంషాబాద్ విమానాశ్రయం పోలీస్‌స్టేషన్‌లో శవపేటికల రిజిష్టరే సాక్ష్యమన్నారు. సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీ ప్రకారం గల్ఫ్ మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలన్నారు. ఉపాధి లేకే ఎక్కువ మంది యువత గల్ఫ్ బాట పడుతున్నారాని అందులో కోరుట్ల నియోజకవర్గ యువతే ఎక్కువగా ఉందని అందుకు కారణం ముత్యంపేట షుగర్



ఫ్యాక్టరీ మూతపడటం ఒక కారణమని తెలిపారు. ఇప్పటికైనా గల్ఫ్ సంక్షేమ నిధి ఏర్పాటు చేసి గల్ఫ్ బాధితుల కుటుంబాల బాధితులను ఆదుకోవాలని లేని పక్షంలో రాబోయే ఎన్నికల్లో వారే తగిన బుద్ధి చెబుతారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ బాధిత కుటుంబాలు, తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థికి దరఖాస్తు చేసుకున్న బిజెపి నాయకులు

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ భాగ్యనగర్ నాంపల్లి పార్టీ కార్యాలయంలో కోరుట్ల నియోజకర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడానికి అవకాశం కల్పించాలని కోరుతూ మండలంలోని వెల్లుల్ల అనుబంధ గ్రామమైన రాంచంద్రంపేటకు చెందిన మెట్‌పల్లి మాజీ జడ్పిటిసి ఆకుల లింగారెడ్డి బిఆర్ఎస్ నుండి బిజెపిలోకి చేరి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థికి దరఖాస్తులు ఆదివారం సమర్పించారు. అలాగే మండలంలోని వెంపేటకు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, బిజెపి సీనియర్ నాయకుడు మారంపల్లి శ్రీనివాస్ సైతం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థికి దరఖాస్తు సమర్పించారు. ఆయా కార్యక్రమాల్లో బిజెపి



పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, నాయకులు మన్నె గంగాధర్, ఏలేటి నరేందర్‌రెడ్డి, కిషోర్, తదితరులుపాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన మెట్‌పల్లి మాజీ జడ్పిటిసి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి మాజీ జడ్పిటిసి ఆకుల లింగారెడ్డి నిజామాబాద్ ఎంపి అర్వింద్ ధర్మపురి సమక్షంలో బిజెపి పార్టీలో చేరగా ఎంపి అర్వింద్ బిజెపి కండువ కప్పి లింగారెడ్డిని ఆదివారం బిజెపిలోకి ఆహ్వానించారు. గతంల కాం గ్రెస్ నుండి జడ్పిటిసిగా గెలుపొందిన లింగారెడ్డి....ఆ తర్వాత ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయన వెంట బిజెపి నాయకులు నరేందర్‌రెడ్డి, బొడ్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త

## మల్లాపూర్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడిగా చిన్నారెడ్డి

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా పాతదాం రాజ్‌పల్లి గ్రామానికి చెందిన కొమ్ముల చిన్నారెడ్డి నియమకమయ్యారు. ఆది వారం నూతనంగా నియమకమైన చిన్నారెడ్డి మాట్లాడుతూ తనను నియమించిన టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్‌కు, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి, ప్రసార కమిటి చైర్మెన్ మధుయాస్కికి, డిసిసి అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కి, టిపిసిసి డెలిగేట్ సుజిత్‌రావుక ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేసిన లయన్స్‌క్లబ్

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆర్థికంగా దెబ్బతిన్న 15మంది నిరుపేద కుటుంబాలకు 25కెజిల బియ్యం బస్తాలను, నెలకు సరిపడా నిత్యావసర సరుకులను, దుప్పట్లను లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు నోముల రంజితరెడ్డి, సభ్యులు రెబ్బటి రాజశేఖర్‌యాదవ్, రాడె అశోక్, నేమూరి సత్యనారాయణ, ఏలేటి చిన్నారెడ్డి, జెడి సుమన్, పుప్పాల నర్సయ్య, అలిశెట్టి మోహన్, పుప్పాల నర్సయ్య, జక్కా దినేష్, తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న దేవాలయ నిర్మాణానికి భూమి పూజ

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండలంలోని కొత్త దాంరాజ్‌పల్లి గ్రామంలో మల్లన్న ఆలయ నిర్మాణానికి ఆలయ నిర్మాణ కమిటి సభ్యులు ఆది వారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఇట్టి కార్య క్రమానికి సిఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత చెన్నమనేని శ్రీనివాస రావు, బిజెపి నియోజకవర్గ నాయకులు జెఎన్.సునీత, సురభి నవీన్‌లు హాజరవ్వగా వారిని మల్లన్న ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బద్దం సరిత కమలాకర్, ఎంపిపి సరోజన ఆదిరెడ్డి, ఉపసర్పంచ్ లత గంగాధర్, ఆలయ నిర్మాణ కమిటి సభ్యులు గడ్డం నవీన్, గంగారెడ్డి, సురేష్, శంకర్, లక్ష్మారెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 15న మెడికల్ కాలేజి ప్రారంభం

**- కృతజ్ఞత సభను విజయవంతం చేయాలి**
**-జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



రాజన్న సిరిసిల్లలో ఈ నెల 15న మెడికల్ కాలేజి ప్రారంభించుకోవడం జరుగుతుందని జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. అదివారం క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జడ్పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ సిరిసిల్ల రెండవ బైపస్‌లో నిర్మించుకున్న మెడికల్ కాలేజిని సిఎం కేసిఆర్ వర్చువల్ ద్వారా ప్రారంభించుకోవడం జరుగుతుందని అన్నారు. కృతజ్ఞత సభను విజయవంతం చేయాలని అన్నారు. సిరిసిల్ల జిల్ల విద్యా హబ్‌గా ఏర్పిడి ఇంజనీరింగ్ కాలేజి, అగ్రికల్చర్ కాలేజి, అగ్రికల్చర్ పాలిటెక్నినిక్ కాలేజి, నర్సింగ్ కాలేజి విద్యా సంస్థలు ఏర్పచుకొవడం జరిగిందని అన్నారు. మెరుగైన వైద్య సేవలతో పాటు మెడికల్ విద్య అందించేందుకు జిల్లాలో మెడికల్ కాలేజి నిర్మాణం జరిగిందని అన్నారు. మెడికల్ చదవలంటే విదేశాలకు వెళ్లి చదువుకోనే వెళ్లేవారిని అన్నారు. తెలంగాణ సాధించుకున్న తరువాత సిఎం కేసిఆర్ జిల్లాకు ఒక మెడికల్ కాలేజి ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని అన్నారు. కృతజ్ఞత సభకు 20వేల మంది పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో టిపిటిడిసి చైర్మన్ గూడురి ప్రవిణ్, జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ జింద కళ, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, వ్వవసాయకమిటి చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్, మ్యాన రవి, నాయకులు తదితరుల పాల్గొన్నారు.

# వీరమాత చాకలి ఐలమ్మ

**- జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ చింతకుంట వద్ద తొలి భూపోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి, తెలంగాణ తెగువకు చిరునామా, మహిళా లోకానికి స్ఫూర్తి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, లైబ్రరీ చైర్మన్ డా. చంద్రశేఖర్‌గౌడ్. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీదల పక్షపాతి ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వమని, చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని, రాష్ట్రంలో బిసి కులవృత్తుల ప్రోత్సాహకంతో కుల వృత్తులకు జీవం పోశారని, రజకులకు ఉచిత కరెంటు ఇస్తూ సంఘ భవనాలకు నిధులు కేటాయిస్తూ అండగా ఉన్న సర్కార్ కెసిఆర్ సర్కార్ అని అన్నారు. రాష్ట్రంలో, దేశంలో ఎక్కడా లేని విధంగా బిడి పెన్షన్, కళ్యాణలక్ష్మి, డబుల్ బెడ్ రూం ఇండ్ల మంజూరు, కెసిఆర్ కిట్, రైతుబంధు, తదితర కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. బిసికుల వృత్తులకు ప్రోత్సాహకం అనేది నిరంతర ప్రక్రియని ప్రతి అర్హులకు ఈ పథకం వర్తింపచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ బాలే శంకర్, ఆనంద్‌రావు, రాజు, శంకర్, రమేష్, రజక సంఘం, సభ్యులు, బిఆర్ఎస్‌పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతి హైస్కూల్‌లో గ్రాండ్ పేరెంట్స్‌డే

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని జ్యోతి బిల్డింగ్ బ్లాక్స్ ప్లే స్కూల్‌లో గ్రాండ్ పేరెంట్స్ డే నిర్వహించారు. పిల్లల పోషణ, పెంపకం, విద్యలో కుటుంబ నిర్మాణానికి వారి ప్రాముఖ్యతను గుర్తించడానికి ప్రభుత్వం ప్రతి సంవత్సరం సెప్టెంబర్‌లో రెండవ ఆదివారం తాతయ్య-అమ్మమ్మ/నానమ్మల దినోత్సవంగా పరిగణిస్తుంది. వీరి కుటుంబం యొక్క గొప్ప సంపద, ప్రేమగల వారసత్వం యొక్క స్థాపకులు, గొప్ప కథకులు, సంప్రదాయాన్ని కాపాడేవారు. తాతయ్యలు కుటుంబానికి బలమైన పునాది. వారి ప్రత్యేక ప్రేమ, సంరక్షణ ద్వారా తాతలు ఒక కుటుంబాన్ని హృదయానికి దగ్గరగా ఉంచుతారు. వారిని సన్మానించేందుకు వారి నిరంతర ప్రేమ, సంరక్షణ, మద్దతు పట్ల గౌరవం, కృతజ్ఞతలు తెలియజేయడానికి జ్యోతి బిల్డింగ్ బ్లాక్స్ ప్లేస్కూల్ యాజమాన్యం ఈ కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న గ్రాండ్ పేరెంట్స్ వారి మనువలు మనువరాళ్లతో ఉత్సాహంగా గడిపారు. గ్రాండ్ పేరెంట్స్‌కు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## జమ్మికుంట పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కసబోజుల వెంకన్న, ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లికి చెందిన కసబోజుల వెంకన్న, జమ్మికుంట మండలంలోని గండ్రపల్లి గ్రామానికి చెందిన ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు లను జమ్మికుంట పట్టణ జమ్మికుంట మండల అధ్యక్షులుగా నియమిస్తూ టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా జమ్మికుంట పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులుగా ఎన్నికైనా కసబోజుల వెంకన్న, ఎర్రబెల్లి రాజేశ్వర్ రావులు మాటాడుతూ.... మాపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ కి హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి



వెంకట్ కి మా నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మాకు అప్పగించిన బాధ్యతలను క్రమశిక్షణతో తూచా తప్పకుండా పూర్తి చేస్తామని అన్నారు.

## సామూహికంగా కుంకుమార్చన

జగిత్యాల అర్బన్, ప్రభాతవార్త :

శ్రావణమాసం ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ వీధి శ్రీరామ మందిరంలో శ్రీ హనుమాన్ చాలీసా భక్త బృందం ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం మాతలచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. మాతల విశేష సంఖ్యలో పాల్గొని శ్రీలక్ష్మి అష్టోత్తరాన్ని పటిస్తూ కుంకుమార్చన కొనసాగించారు. వైదిక క్రతువును సంగనభట్ల నరేంద్ర శర్మ నిర్వహించారు. ఈ సందర్బంగా శ్రీరామ మందిరమును సాంప్రదాయ బద్దంగా అలంకరించారు. అమ్మవారి నామస్మరణతో మారు మోగింది. విచ్చేసిన మాతలకు తీర్థ ప్రసాదంతో పాటు కుంకుమార్చన నిర్వహించిన పసుపు, కుంకుమ అందజేసి ఆశీర్వచనం చేశారు.

# రాజన్న సిరిసిల్ల వార్త



## సమ్మెలు వద్దు... సానుకులం ముద్దు

**-అంగన్‌వాడి జిల్లా అధ్యక్షురాలు పద్మ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సానుకులంగా వెళ్లి సమస్యలు పరిష్కరం చేసుకోసుందని జిల్లా అంగన్‌వాడి టీచర్ అధ్యక్షురాలు పద్మ శనివారం ప్రకటనలో తెలిపారు. ప్రకటనలో జిల్ల అధ్యధక్షురాలు మాట్లాడుతూ అంగన్ వాడి వర్కర్స్‌ని అంగన్‌వాడి టీచర్స్‌గా తెలంగాణ ప్రభుత్వం నామకరణం చేయడం జరిగిందని అన్నారు. ఇప్పటికి మా వేతనాలు సిఎం కేసిఆర్ సానుకులంగా స్పదించి పెంచడం జరిగిందని అన్నారు. కళ్యాణ లక్ష్మి పథకం, అసరా పెన్షన్ , గృహలక్ష్మి పథకం, అన్ని సంక్షేమ పథకాలను అంగన్‌వాడిలకు వర్తింపు జేయాలని అని ప్రభుత్వంకు విన్నవించుకుద్దాం అని అన్నారు. సమస్యల పరిష్కరంకు ధర్నాలు, సమ్మెలు చేయడం సరికాదని అన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను కలిసిన మోతె గ్రామ మున్నూరుకాపు నూతన కార్యవర్గం

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



జగిత్యాల అర్బన్ మండలం మోతె గ్రామ మున్నూరుకాపు సంఘం నూతన కార్యవర్గం సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించగా, నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపి అభినందించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. అనంతరం చేటి శ్రీనివాస్, పడాల శంకర్, శ్రీనివాస్, జలేంధర్, పిట్ట చంద్రయ్య, పిట్ట భాస్కర్, తదితరులు బిఆర్ఎస్‌పార్టీలో చేరగా కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సురేంధర్‌రావు, సర్పంచ్ స్వప్న రాజేశ్వర్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు శేఖర్, ఎస్టీ సెల్ శ్రీరామ్ భిక్షపతి, రైతుబంధు మండల కన్వీనర్ జుంబర్తి శంకర్, మండల ఉప అధ్యక్షులు తుమ్మ గంగాధర్, వార్డు మెంబర్ పిట్ట గంగాధర్, నాయకులు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బరాజేశ్వర స్వామిని దర్శించుకున్న జెడ్పీచైర్‌పర్సన్ దావ వసంత

సారంగాపూర్, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల, కోనాపూర్ దుబ్బరాజేశ్వర స్వామిని ఆదివారం జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ దంపతులు ఆలయంలో ప్రత్యేకత శ్రావణమాసం ఏకాదశి సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. అనంతరం ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దుబ్బరాజేశ్వర స్వామివారి కృపకటాక్షం ఎల్లప్పుడూ జిల్లా ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారన్నారు. వెంట ఆలయ ఈవో అనూష, వ్యవస్థాపక ధర్మకర్త పొరండ్ల శంకరయ్య, ఆలయ ధర్మకర్త నరేష్, ఆలయ అధికారులు, రజనికాంత్, రవి, ఆలయ అర్చకులు ఉన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు న్యాయం

### - పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**మల్యాల, ప్రభాత వార్త:** పార్టీలకతీతంగా ఉద్యమించి కొట్లాడి సాధించిన తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ఆశలను వమ్ము చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో మాత్రమే ప్రజలకు న్యాయం జరిగిందని, ఇక ముందు కూడా అధికారంలోకి రాగానే ప్రజలకు అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. ఆదివారం మల్యాల మండలం బలవంతపూర్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జీ మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో చేపట్టిన గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్ళి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి అధికారంలోకి రాగానే చేపట్టనున్న సంక్షేమ కార్యక్రమాలపై ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని, రైతులను ప్రజలను మోసంకు గురి చేస్తున్న ప్రభుత్వంకు బుద్ధి చెప్పేందుకు గాను విద్యార్థి దశ నుండి ప్రజా సమస్యలు నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడుతున్న మేడిపల్లి సత్యంకు మద్ధతునిచ్చి బిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పి కాంగ్రెస్ ను గెలిపించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు చెర్ల పద్మ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు టి. విజయ లక్ష్మి దేవేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆనంద రెడ్డి, నాయకులు ఆదిరెడ్డి మహిపాల్ రెడ్డి, శోభారాణి లక్ష్మినారాయణ, ముత్యం శంకర్, నరసింహ రెడ్డి, శనిగరపు తిరుపతి, నల్ల తిరుపతి రెడ్డి, దొమ్మటి నారాయణ, లక్ష్మణ చారి, లక్ష్మణ్, కటకం వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బహుజన చైతన్యానికి చాకలి ఐలమ్మ ప్రతీక

### - జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ





**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** తెలంగాణ బహుజన చైతన్యానికి మహిళా శక్తికి చాకలి ఐలమ్మ ప్రతీక అని జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. అదివారం సమీకృత కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ సాయిధ రైతాంగ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను జిల్లా బిసి అభివృద్ది శాఖ అద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ సాయుధ ఉద్యమ సమయంలో ఐలమ్మ చూపిన ధైర్య సాహసాలు ఎనలేనివి అన్నారు. ఐలమ్మ స్ఫూర్తితో సబ్బండ వర్గాల సంక్షేమం మహిళ అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. స్వరాష్ట్రం తెలంగాణ ఏర్పాడక తెలంగాణ పోరాట యోదులను ప్రభుత్వం సమున్న రీతిలో స్మరించుకుటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధిఅధికారి రాఘవేంద్ర, జిల్లా పౌర సంబంధాల అధికారి మామిండ్ల దశరథం, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అకునూరి శంకరయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, రజక సంఘం నాయకులు అక్కరాజు శ్రీనివాస్, మల్లేశం, రవి, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

**తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి చాలకి ఐలమ్మ...:** సిరిసిల్ల పట్టణంలో రజక సంఘం అధ్వర్యంలో ఐలమ్మ చౌరస్తాలో నిర్వహించిన ఐలమ్మ వర్ధంతి వేడుకల్లో జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, హాజయ్యారు. ఈ సందర్భంగా జడ్పి చైర్‌పర్సన్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి చాకలి ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తితో పోరాటం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అక్కరాజు శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ జింద కళ, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, బొల్లి రాంమోహన్, మల్లేశం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు పక్షపాతి సిఎం కేసీఆర్

### - జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్రంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నాడని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణ 10వ వార్డు లింగంపేటకు చెందిన 30 మంది నాయకులు బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కౌన్సిలర్ భారతి రాజయ్య, యూత్ నాయకులు దామోదర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బిజెపి పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరగా బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో శిస్తు వసూలు చేస్తే నేడు రైతులకు రైతుబంధు ఇస్తున్నామని, ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుతో లింగంపేట్ శివారు అభివృద్ధి చెందిందని, ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ అండగా ఉంటామని, లింగంపేట్‌కు చెందిన 52 మంది అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. గత నాయకులు నిర్లక్ష్యం వల్ల ఇష్టా రీతిన పట్టణ మాస్టర్‌ప్లాన్ జరిగిందని, లింగంపేట్‌లో అన్ని కుల సంఘాలకు నిధులు కేటాయించడం జరిగిందని, గంగమ్మ గుడి అభివృద్ధికి కృషి చేస్తున్నామని, వైకుంఠదామం అభివృద్ధికి సైతం నిధులు మంజూరు చేశామని, బస్తీ దవఖానా సైతం త్వరలో ఏర్పాటు చేస్తామని అన్నారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమంతో పల్లె, పట్టణాల రూపు రేఖలు మారాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ప్రధానకార్యదర్శి ఆనంద్‌రావు, ఉప అధ్యక్షులు రాజ్‌కుమార్, మాజీ సర్పంచ్ నర్సయ్య, నాయకులు చిరంజీవి, రమేష్, శ్రీనివాస్, ప్రవీణ్, దేవేంధర్, ద్యాగల వెంకటి, నారాయణ, ధర్మయ్య, కోటేశ్వర రావు, బిక్షపతి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

### - జగిత్యాల డిఎస్పీ వెంకటస్వామి



**ధర్మపురి,ప్రభాతవార్త :** త్వరలో జరగనున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తమండలి సభ్యులు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని జగిత్యాల డిఎస్పీ వెంకటస్వామి సూచించారు. ధర్మపురి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆదివారం గణేష్ నవరాత్రి ఉత్సవాలపై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని నిబంధనలు ఎట్టి పరిస్థితుల్లో అతిక్రమించరాదని పేర్కొన్నారు. గణేష్ మంటపాలను విద్యుత్ పోల్స్ ద్వారా విద్యుత్ సౌకర్యం తీసుకునేది ఉంటే ముందుగా విద్యుత్ అధికారుల అనుమతి తీసుకోవాలని సూచించారు. గణేష్ నిమజ్జనం రోజు డిజె సౌండ్స్‌కు అనుమతి లేదని, నిమజ్జనం రోజు మద్యం సేవించి ఉత్సవాల్లో ఆటంకాలు జరగకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ రమణమూర్తి, ఎస్సై దత్తాద్రి, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ, ఎంపిపి చిట్టిబాబు, దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న, ఎఎంసి చైర్మన్ అయ్యో రాజేష్, పార్టీలకు చెందిన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### మెడికల్ కెమిస్ట్ హ్యాండ్ డ్రగ్గిస్ట్ కమ్యూనిటి హాల్

# నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ



**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :** మెట్‌పల్లి పట్టణ మెడికల్ కెమిస్ట్ హ్యాండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన కమ్యూనిటి హాల్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆదివారం భూమి పూజ చేసి ప్రారంభించారు. ఇట్టి నిర్మాణానికి ఎమ్మెల్యే నిధుల నుండి రూ. 41లక్షల నిధుల మంజూరు పత్రంను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యేను మెడికల్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మెల్యేగా నాలుగుసార్లు గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఇప్పుడు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనయుడు కల్వకుంట్ల సంజయ్‌ని కెసిఆర్ ప్రకటించారాని మీ అందరి మద్దతు సంజయ్‌పై ఉంచి మరోసారి గెలిపించాలని కోరారు. అలాగే కమ్యూనిటి హాల్ కోసం మరోమారు నిధులు కేటాయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు గాజంగి సుదర్శన్, సభ్యులు విజయ్‌కుమార్, చిలివేరి శ్రీనివాస్, రాణవేని సత్యనారాయణ, సామల్ల గోవర్ధన్, దొంతుల లక్ష్మణ్, బర్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

### బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి టికెట్‌కై

# దరఖాస్తు చేసుకున్న సుజాతరెడ్డి



**కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో కరీంనగర్, సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థిగా బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పోతుగంటి సుజాత రెడ్డి నియోజకవర్గ టికెట్ కోసం ఆదివారం దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పద్మజా రెడ్డి, లత రెడ్డి, రాధ, లక్ష్మి, అక్షయ రెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి అంగన్‌వాడీల సమ్మె బాట


### - నిలిచిపోనున్న పౌష్టికాహారం పంపిణీ

**చందుర్తి, ప్రభాతవార్త:** ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు వేతనాలు పెంచాలని కోరుతూ అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఆయాలు సోమవారం నుంచి సమ్మె బాట పట్టనున్నారు. ఈ మేరకు సమ్మె నోటీసును తహశీల్దార్ కార్యాలయాల్లో, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయాల్లో అందజేశారు. ఏకకాలంలో ఉపాధ్యాయులు, ఆయాలు సమ్మె బాట పట్టడంతో అంగన్‌వాడీ కేంద్రాలు మూత పడనున్నాయి. దీంతో చిన్నారులకు, గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహార పంపిణీ నిలిచిపోనుంది. తెలంగాణ ప్రభుత్వం అన్ని విభాగాల ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించడంతోపాటు వేతనాలు పెంచగా, అంగన్‌వాడీ ఉపాధ్యాయుల వేతనాలు పెంచకపోవడంతో సమ్మెకు దిగుతున్నారు. అంగన్‌వాడీ ఉపాధ్యాయులకు అదనంగా బిఎల్ఓ డ్యూటీలను కూడా వేశారు. అంగన్‌వాడీ ఉపాధ్యాయులు సమ్మెలో ఉంటే ఓటరు నమోదు ప్రక్రియ కూడా నిలిపోనుంది. అంగన్‌వాడీ ఉపాధ్యాయులు సమ్మెలో పాల్గొనకుండా అధికారులు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. దీంతో ప్రభుత్వం, ఉన్నతాధికారులు, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించారు. ఆదివారం రాత్రి వరకు కూడా అధికారులు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులకు ఫోన్ చేసి సమ్మెలో పాల్గొనవద్దని కోరినట్లు తెలిసింది. ఎఐటియుసి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ సిబ్బంది సమ్మెలో పాల్గొనున్నారు.

# నుస్తులాపూర్‌లో వైభవంగా బోనాల పండుగ

**- ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రసమయి**

**కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త:** తిమ్మాపూర్ మండలంలోని నుస్తులాపూర్ గ్రామంలో మహిళలంతా బోనమెత్తారు. గ్రామంలో పోచమ్మ తల్లి నాగదేవత పున ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం బోనాల జాతర కార్యక్రమాన్ని నుస్తులాపూర్ సర్పంచ్ రావుల రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ప్రతీ ఇంటి నుండి మహిళలు బోనం ఎత్తుకున్నారు. పోచమ్మ ఆలయం వరకు డప్పు చప్పుళ్ళు, శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలతోపాటు జీవాల బలి కార్యక్రమలను ఘనంగా నిర్వహించారు. ఆలయం వద్దన పోచమ్మ దేవతకు బోనాలతో మొక్కులు సమర్పించిన మహిళలు కొబ్బరి కాయలు కొట్టి, బియ్యం, బట్టలు దేవతకు సమర్పించారు. ఎమ్మెల్యే రసమయి, సిరిసిల్ల జడ్పీ వైస్ చైర్మన్ సిద్దం వేణు వేడుకల్లో పాల్గొని పోచమ్మ ఆలయం వద్ద మొక్కులు తీర్చుకొగా అర్చకుడు మంత్రోచ్చరణలతో ఆశీర్వాదాలను అందించారు. గ్రామ ప్రజాప్రతినిధులు రావుల రమేష్ ఆధ్వరనంయలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రసమయి మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా నుస్తులాపూర్‌లో బోనాల పండుగ ఉత్సవాలు సర్పంచ్ రావుల రమేశ్ వైభవంగా నిర్వహించారు అని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. ప్రజలంతా కులమతాలకు అతీతంగా ఎంతో సంతోషంగా ఈ బోనాల పండుగను జరుపుకుంటున్నారని, ఆ అమ్మవారి ఆశీస్సులతో నుస్తులాపూర్ ప్రజలంతా సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నుస్తులాపూర్ ఉపసర్పంచ్ బేతి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ కొత్త తిరుపతిరెడ్డి, వంగాల శ్రీనివాస్ రెడ్డి, నూనె సురేష్, సంజీవరెడ్డి, ఎన్నం బాల్ రెడ్డి, ఇనుకొండ రాజిరెడ్డి, పడాల రామస్వామి, గట్టయ్య యాదవ్, నరసయ్య యాదవ్, రమణాచారి, రవీంద్ర చారి, బ్రహ్మాచారి, అంజిరెడ్డి, నరసింహారెడ్డి, వెంకటిరెడ్డి, రమేష్, పద్మ, రంజిత్, సంపత్, అంజయ్య, వార్డు సభ్యులు, కుల సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# జోష్ నింపిన ఓటర్ల అవగాహన సైక్లింగ్ ర్యాలీ

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** ఓటర్లు చాలా చైతన్యంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, తద్వారా అభివృద్ధి శరవేగంగా కొనసాగుతుందని శాతావాహన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఎన్.మల్లేష్, కరీంనగర్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ చైర్మన్, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి, అధ్యక్షులు డాక్టర్ కెప్టెన్ బి.మధుసుదన్‌రెడ్డి, కార్యదర్శి సురభి వేణుగోపాల్ తదితర బాధ్యులతో కలిసి స్థానికంగా తెలంగాణ చౌక్ వద్ద ఏర్పాటు చేసినటువంటి ఓటర్ల అవగాహన సైక్లింగ్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా నిర్ణయాత్మక పాత్రను పోషించడమే కాకుండా అభివృద్ధికి చేయూతనిస్తుందని తెలిపారు. ప్రజాస్వామ్యం విజయవంతం కాపడడానికి ఓట్లు చాలా ఉత్తమమైన పాత్రను పోషించడమే కాకుండా చైతన్యపర్చడంలో ప్రధాన భూమికను పోషిస్తుందని చెప్పారు. ఓట్లు వెలకట్టలేనివని, వసతుల కల్పనకు చాలా గొప్పగా వ్యవహరిస్తాయని, భవిష్యత్‌ను నిర్దేశిస్తుందని వారు చెప్పారు. కరీంనగర్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ వారు చాలా స్ఫూర్తిదాయకంగా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. వారు చేపట్టిన ఈ కార్యక్రమం చాలా గొప్పనైనదని కొనియాడారు. సైక్లింగ్ చేయడం వలన చాలా ఆరోగ్యంగా ఉంటామని, రోజువారి కార్యకలాపాలనకు ఉషారుగా నిర్వర్తించడమే కాకుండా రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో చాలా కీలకంగా ఉంటుందని, సైక్లింగ్‌ను రోజువారి పనిగా మలుచుకోవాలని, విధిగా సైక్లింగ్ చేసి ఆరోగ్యకర జీవనాన్ని గడపాలని కోరారు. సైక్లింగ్ చేయడం వలన పలు వనరులు మిగులుతాయని, జతీయ ఆదాయం ప్రభావితం అవుతుందని కొనియాడారు. ఈ ర్యాలీకి విశేష సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారని తెలుపుతూ ఈ ర్యాలీ కేవలం తెలంగాణ చౌరస్తా నుండి కోర్టు చౌరస్తా వరకు కొనసాగుతుందని తెలిపారు. ర్యాలీ అనంతరం ఓటర్లు చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని చెప్పారు. ఈ ర్యాలీలో సుమారు 250 మందికిపైగా విద్యార్థులు పాల్గొని ఓటు హక్కును వినియోగించుకో దేశాన్ని రక్షించుకో, ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి దిక్కు అనే నినాదాలతో నగరాన్ని మారుమోగించారు.



# ఐలమ్మ స్ఫూర్తితో తెలంగాణను పున నిర్మించుకోవాలి

**- ఏఐఎఫ్‌బి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి జోజిరెడ్డి**

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో తెలంగాణను పున నిర్మించుకోవాలని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి జోజిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఐలమ్మ వర్ధంతి పురస్కరించుకొని కరీంనగర్‌లో ఐలమ్మ విగ్రహానికి పార్టీ నేతలతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, దోపిడీ పీడన నుంచి విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని, ఐలమ్మ స్ఫూర్తితో మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మహనీయులు పోరాటాలు భావితరాలకు తెలువాలని కేవలం జయంతికి, వర్ధంతిలకు నివాళులర్పిస్తేనే తెలియదని, ఐలమ్మ పేరు మీద ప్రత్యేక యూనివర్సిటీ, తెలంగాణ రాష్ట్రంలో ఏదో ఒక జిల్లాకి ఐలమ్మ పేరు పెట్టాలని జోజిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గం కన్వీనర్ పెద్దెలి శేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు రాజశేఖర్ గౌడ్, నగర అధ్యక్షుడు సూర్యారావు, కార్మిక సంఘం నాయకుడు శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో ఉద్యమిస్తాం

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి**

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొరలకు, దేశ్ముకులకు జాగిర్దారులకు వ్యతిరేకంగా కథనరంగంలో శివంగిలా దూకి తెలంగాణ యావత్తు పోరాట స్ఫూర్తిని నింపిన దీర వనిత చిట్యాల ఐలమ్మ పోరాట స్ఫూర్తితో జిల్లాలో ప్రజా సమస్యలపై ఉద్యమిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి అన్నారు. ఆదివారం చిట్యాల ఐలమ్మ 38వ వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్ రోడ్‌లోని చిట్యాల ఐలమ్మ విగ్రహానికి సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ.. ఐలమ్మ తెగువతో తన కుటుంబాన్ని కాపాడుకోవడమే కాక తెలంగాణ వ్యాప్తంగా ఉద్యమ వేడిని రాజేసిందని, వారి పోరాట, ఆశయాల స్ఫూర్తితో జిల్లాలో పేద ప్రజల పక్షాన రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని వాసుదేవ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గిట్ల ముకుందరెడ్డి, గుడి కందుల సత్యం, జిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్, ఎడ్ల రమేష్, జి.రాజేశం, నాయకులు జి.తిరుపతి నాయక్, పున్నం రవి, లక్పతి నాయక్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలి

**- ఏఐఎఫ్‌బి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి జోజిరెడ్డి**

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** విద్యాశాఖలోని సమగ్ర శిక్షలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్యాక్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి జోజిరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం కలెక్టరేట్ ముందు దీక్ష చేస్తున్న ఉద్యోగులకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వస్తే కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఉద్యోగులే ఉండరు ప్రతి ఉద్యోగి పర్మినెంట్ చేస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయ్యి పది సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు ఏ ఒక్క శాఖలో పనిచేసే ఉద్యోగులను కూడా పర్మనెంట్ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించలేదని, వెంటనే రాష్ట్రంలో పనిచేస్తున్న అన్ని శాఖల ఉద్యోగులకు ఉద్యోగం కల్పిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయాలని, లేని పక్షణ రాష్ట్రవ్యాప్తంగా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరపున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని జోజిరెడ్డి డిమాండ్ చేశారు. అప్పటి వరకు మినిమం టైం స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ చొప్పదండి కన్వీనర్ పెద్దెలి శేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు రాజశేఖర్ గౌడ్, సత్యారావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎఫ్‌బి పార్టీలో చేరిన మృత్యుంజయం



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త** కరీంనగర్ మాజీ ఎమ్మెల్యే, సీనియర్ రాజకీయ నాయకులు కటుకం మృత్యుంజయం ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లోపాయి కార ఒప్పందంతో రాజకీయాలు చేస్తున్నారంటూ ఆరోపిస్తూ రెండు రోజుల క్రితమే బీజేపీ పార్టీకి రాజీనామా చేశారు. బీజేపీ పార్టీలో ఎన్నికలలో డివిజన్లు, నియోజకవర్గాలకు ఇన్చార్జిలుగా ఉండి అభ్యర్థులను గెలిపించడంలో ముఖ్య పాత్రను పోషించారు. సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా పనిచేసి పార్టీని జిల్లాలో పటిష్టపరిచారు. సుభాష్ చంద్రబోస్ స్థాపించిన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో జాతీయ కార్యదర్శి దేవ రాజన్, రాష్ట్ర అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి సమక్షంలో మృత్యుంజయం చేరారు. ఏఐఎఫ్‌బి జాతీయ కార్యదర్శి దేవ రాజన్‌ను కలిసి మృత్యుంజయ సంప్రదింపులు జరిపారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్ బాధ్యతలను మృత్యుంజయంకి అప్పగించనున్నట్లు సమాచారం.

## చాకలి ఐలమ్మకు ఘననివాళులు అర్పించిన బీజేపీ నేతలు

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ బీజేపీ శ్రేణులు ఆదివారం చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ బీజేపీ అసెంబ్లీ కో ఇన్చార్జ్ బాస సత్యనారాయణరావు, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మునిగంటి కుమార్, వెస్ట్ జోన్ అధ్యక్షులు పొన్నాల రాము, పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ ఉప్పరపల్లి శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు గుండారపు సంపత్, బీజేవైఎం నాయకులు ఈసపెల్లి మహేష్, బీజేవైఎం సోషల్ మీడియా కన్వీనర్ కొలిపాక అరవింద్, బీజేవైఎం కార్యవర్గ సభ్యులు న్యాత ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# పిఏసిసిఎస్ భవన నిర్మాణానికి భూమిపూజ చేసిన విప్ కౌశిక్‌రెడ్డి

వీణవంక, ప్రభాతవార్త:



రైతు సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని ప్రభుత్వ మండలి విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. ఆదివారం వీణవంక మండల కేంద్రంలో ప్రాథమిక సహకార సంఘ కార్యాలయ భవన నిర్మాణానికి విండో చైర్మన్ భాస్కర్ రెడ్డితో పాటు పాలకవర్గం భూమి పూజకు ఏర్పాటు చేయగా, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి ముఖ్య అతిథిఘా హాజరై భూమి పూజ చేసారు. అనంతరం జరిగిన సమావేశములో విప్ కౌశిక్ మాట్లాడుతూ రైతులకు రెండు పంటలకు సాగు నీరు, రైతులకు 24గంటల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, రైతులకు పెట్టుబడికి రైతుబంధు, రైతులు ఏ విధంగా మరణించిన రైతు భీమా లాంటి పథకాలను అందించి ఏ రాష్ట్రములో లేని విధంగా వారి సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మన రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమును ఇతర రాష్ట్రాలు కొనియాడుతున్నారని అన్నారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, జెడ్పిటిసి వనమాల సాధావారెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రఘుపాల్‌రెడ్డి, వీణవంక గ్రామ సర్పంచ్ నీల కుమార్, మాజీ విండో చైర్మన్ గంగాడి తిరుపతిరెడ్డి, విండో పాలక వర్గ సభ్యులు, వివిధ గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచులు, ఉప సర్పంచులు, బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రవి శంకర్ సమక్షంలో భారీగా చేరికలు

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం తాటిపల్లి గ్రామంలో కాంగ్రెస్ కు చెందిన పలువురు, మరికొందరు రైతులు ఆదివారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవి శంకర్ మాట్లాడుతూ... సిఎం కేసీఆర్ చేపడుతున్న పలు సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో భారీగా చేరుతున్నారన్నారు. పార్టీ బలోపేతంతో పాటుగా రాబోయే ఎన్నికల్లో విజయానికి ప్రతి కార్యకర్త సైనికుడిగా పని చేయాలని అన్నారు. ఈ సందర్భంగా తాటిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బెజ్జంకి చిన్న దుర్గ ఆధ్వర్యంలో సుమారు వంద మంది బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారందరికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు కాంపల్లి శేఖర్, వార్డు మెంబర్ వెంకట్, మాజీ అధ్యక్షులు రాయమల్లు ప్రధాన కార్యదర్శి నరేష్, సీనియర్ నాయకులు కస్తూరి రాజసం, గంగాధర్, రవి, తిరుపతి, రాజబాబు, బాపురెడ్డి, ఒరుగంటి రాజు పాల్గొన్నారు.

# నిత్యావసరాల ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**- టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

ఓదెల, ప్రభాత వార్త:



నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డిజీల్ ధరలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నాయని టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పేర్కొన్నారు. ఆదివారం హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమంలో భాగంగా గడప గడపకు కాంగ్రెస్ పార్టీ పల్లె పల్లెకు విజ్జన్న అనే నినాదంతో ఓదెల మండలంలోని ఇందుర్తి గ్రామంలో పాదయాత్రను టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామంలో నేను పాదయాత్ర చేస్తుంటే ప్రజలు మాకు అనేక సమస్యలు వివరించారని, ఈ రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఇందుర్తి గ్రామ ప్రజలను పట్టించుకోకుండా కాలం గడుపుతున్నారని ఎద్దేవా చేశారు. గ్రామంలోని ప్రజలకు పూర్తిస్థాయిలో పెన్షన్స్, రేషన్ కార్డులు, ఇతర సంక్షేమ పథకాలు అందించకుండా పబ్బం గడుపతున్నారని ఎమ్మెల్యే దాసరిని విమర్శించారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మీకు ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు రాకుండా ఉంటాయని, కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలందరికి అండగా నిలిచి గొప్ప సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఈ సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు. పేద ప్రజలను పట్టించుకోకుండా నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా మంజూరు చేయకుండా పబ్బం గడుపుతున్నారని అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పడల రాజు, ఎంపిటిసి తిప్పారపు శారద సంపత్, ఎంపిటిసి రాగిడి రవీందర్ రెడ్డి, అలేటి సంపత్ రెడ్డి, ఉప సర్పంచ్ గీరం సాంబమూర్తి, కంకణాల భాస్కర్ రెడ్డి, పిట్టల రవి కుమార్, వీరయ్య, నాగపూర్తి రవి, బండారు శ్రీనివాస్, సాయి చరణ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి అంబాల కొమురయ్య, సింగిల్ విండో డైరెక్టర్ ఆళ్ల సుమన్ రెడ్డి, గోసిక రాజేశం తదితరులు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**- మహిళా లోకానికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన చాకలి ఐలమ్మ**

**- జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు**

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ (చిట్యాల ఐలమ్మ) వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, జమ్మికుంట రజక సంఘం అధ్యక్షులు వరగంటి సదానందం మాట్లాడుతూ..... చాకలి ఐలమ్మ తెలంగాణ రాష్ట్రానికి స్ఫూర్తి ప్రధాత అని జయంతి, వర్ధంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ వారి ఆశయ సాధనలో మనం పాలు పంచుకున్న వాళ్ళం అవుతామని అన్నారు. ఒక మహిళగా వీరనారిగా మహిళ లోకానికి స్ఫూర్తి ప్రధాతగా చాకలి ఐలమ్మ చిరస్మరణీయురాలిని వారి జీవితం పోరాట పటిమ నేటి మహిళా లోకానికి ఆదర్శం అని వారి ఆశయ సాధనలో మనమంతా ముందుకు వెళ్ళామని అన్నారు. మహిళలు ఇలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని అన్ని రంగాల్లో రాణించి నింగిలో సగం ఆకాశంలో సగం అన్నింటిలో సగం అని చెప్పడమే కాదు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట రజక సంఘం అధ్యక్షులు వరగంటి సదానందం, కౌన్సిలర్ పొనగంటి సారంగం, దప్పేట రవీందర్, రాచమల్ల రవి, బూరుగుపల్లి రాము, ఎజ్జ తిరుపతి, పసునూటి మల్లిఖార్జున్, పూసాల శ్రీనివాస్, ధర్మల శంకర్, గాజ కిరణ్, శ్రీనివాస్, చానకొండ శ్రీను, సారయ్య, పరుశురాం, సంపత్, పాపయ్య, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



## వుడ్ కార్నింగ్ యంత్రాన్ని ప్రారంభించిన ఎంపిపి

వీణవంక, ప్రభాతవార్త:



వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ముమ్మాడి యమున సాంబమూర్తి, వీణవంక మండలం చల్లూర్ గ్రామంలో వుడ్ కార్నింగ్ యంత్రాన్ని ఏర్పాటు చేయగా, ఆదివారం వీణవంక మండల ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు, బిఆర్ఎస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## మల్యాలలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

మల్యాల, ప్రభాత వార్త:



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని మల్యాల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బ్లాక్ చౌరస్తా వద్ద ఐలమ్మ విగ్రహానికి మల్యాల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, మల్యాల రజక సంఘం అధ్యక్షులు పోచంపల్లి రాయమల్లు, రాష్ట్ర నాయకులు గౌరపల్లి లక్ష్మణ్ లు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మల్యాల రజక సంఘం ఉపాధ్యక్షులు కోరేపు గంగాధర్, సలహదారు కనగర్తి నరేష్ తో పాటు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ భవన నిర్మాణానికి నిధుల మంజూరుకై మంత్రికి వినతి

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని వెంగళాయిపేట గ్రామ ముదిరాజ్ సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరుకై రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు ముదిరాజ్ సంఘ నాయకులు కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో ఆదివారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నిధుల మంజూరుకై మంత్రి హమీఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోలి సురేంధర్ రెడ్డి, కోరుకంటి రాజేశ్వర్ రావు, సాగి శ్రీనివాస్ రావు, చిందం తిరుపతి, బండి వెంకన్న, రచ్చమధుకర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఐతరవేని గంగాధర్, గౌరవ అధ్యక్షులు పిట్టల కర్ణాకర్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరికలు

- బిఆర్ఎస్‌కు భారీ షాక్
- రామగుండం 21వ డివిజన్‌లో బిఆర్ఎస్ ఖాళీ
- రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని ప్రజలు గమనించారు.
- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ వెల్లడి

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 21వ డివిజన్‌లో బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రముఖులు ఈ సారి కాంగ్రెస్ పార్టీలో చేరారని వ్యాఖ్యానించారు. రామగుండం నందె మార్కెట్ 21వ డివిజన్‌కు చెందిన పెద్దలు, యువకులు, మహిళలు ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఓదెల రాజమౌళి ఆధ్వర్యంలో నర్రి సతీష్, సమ్మయ్య, మహేష్, గోపాల్‌తోపాటు 200 మంది యువకులు కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారని తెలిపారు. అలాగే పేద ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం మాయ మాటలతో మోసం చేస్తున్నారని, రానున్న ఎన్నికల్లో కెసిఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు. రామగుండం ప్రజలు నా కుటుంబ సభ్యులని, నా చివరి శ్వాస వరకు ఈ ప్రాంత ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు. రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ ఇస్తామని, ఇల్లు ఇట్టుకోవడానికి 5లక్షల రూపాయలు, ఫీజు రియంబర్స్‌మెంట్, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని అన్నారు. నిరంతరం ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రామగుండం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఈదునూరి హరిప్రసాద్, కార్పొరేటర్ ముస్తాఫా, మాజీ కార్పొరేటర్ ఈసంపల్లి అంజుల్, మాజీ కార్పొరేటర్ మొహమ్మద్ నస్రీన్ బేగం, రామగుండం నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ రషీద్, అంతర్గాం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగంకిరణ్ కుమార్ గౌడ్, షిప్ కమిటీ చైర్మన్ రాజేష్, బిసి సెల్ టౌన్ ప్రెసిడెంట్ సదు రమేష్, ఎండి.తాజ్, పప్పి, సిరిశెట్టి సతీష్, బుతుల్, బొద్దుల శంకర్, అల్లి శంకర్, అతర్ పాషా, పీక అరుణ్, ప్రేమ్‌కుమార్, యుసీన్, ఇసుఫ్, బిల్ల ఇమ్రాన్, తాజ్ ఖాన్, యాకుబ్ తదితరులున్నారు.

# రానున్నది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే

- రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్

చందుర్తి, ప్రభాతవార్త.

మరో రెండు మూడు మాసాల్లో రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం ననుగుల గ్రామంలో ఉప సర్పంచ్ పృథ్వీరాజ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లివల్లి నాగయ్యతోపాటు 60 మంది యువకులు ఆదివారం ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలోకి చేరగా, వారిని ఆయన కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిక మెజారిటీతో గెలిచి, రాష్ట్రంలో అధికారం చేపట్టడం ఖాయమని అన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని, అందుకే ప్రజలు, యువతకాంగ్రెస్ వైపు చూస్తున్నారని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావమే ముఖ్య అజెండాగా ఏర్పడిన టిఆర్ఎస్ పార్టీ ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీగా రూపాంతరం చెంది తనలో నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని బయటకు పంపివేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం లేదని, టిఆర్ఎస్ ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా చందుర్తి మండలంలో ఒక్క డబుల్ బెడ్ రూం ఇళ్లయిన చూపిస్తారా అని సవాలు విసిరారు. వేములవాడ నియోజక వర్గం ఎందుకు వెనుకబడిపోయిందో ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో వస్తున్న టూరిస్ట్ అభ్యర్థులను ప్రజలు ఆదరించరని అన్నారు. రాష్ట్రంలోని ప్రజలు అభివృద్ధి గురించి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిన కాంగ్రెస్ పార్టీని మళ్లీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని, అందులో భాగంగా నియోజక వర్గ ప్రజలు తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని కోరారు. గ్రామంలో గంగిరెడ్డుల కాలనీవారు ఆది



శ్రీనివాస్‌కు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, జడ్పీటిసి నాగం కుమార్, నాయకులు ఏగోలపు శ్రీనివాస్, ముస్కు ముకుంద రెడ్డి, నేతికుంట జలపతి, ఏగోలపు అంజయ్య, గొట్టె ప్రభాకర్, దేవస్వామి, కనకరాజు, బొల్లిపల్లి చిరంజీవి, సోమ్ లాల్, సత్తి రెడ్డి, నాగరాజు, గంట మల్లేశంతోపాటు పెద్ద ఎత్తున్న పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ

ముత్తారం, ప్రభాతవార్త.



తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని బిఆర్ఎస్ ముత్తారం మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి అన్నారు. ఆదివారం ముత్తారం మండల కేంద్రంలోని అడవి శ్రీరాంపూర్ చౌరస్తాలో చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని పురస్కరించుకొని, ఆమె చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ పోరాట కాలంలో వారు కనబరిచిన ధైర్య సాహసాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, మండల యూత్ అధ్యక్షుడు రాగుల సతీష్, నాయకులు ఎర్రవెల్లి పాపారావు, అశోక్, మచ్చుపేట సర్పంచ్ మేడగోని సతీష్ తదితరులున్నారు.

# పుట్ట మధు ఎమ్మెల్యేగా గెలవాలని పూజలు

ముత్తారం, ప్రభాతవార్త.



మంథని నియోజక వర్గంలో ఈ సారి ఎమ్మెల్యేగా పుట్ట మధూకర్ గెలవాలని శ్రీ మల్లికార్జున స్వామి అఖిల భారత మున్నూరు కాపు నిత్య అన్నదానం సత్రం చారిటబుల్ ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ ఎల్ల సంతోష్ ఆధ్వర్యంలో కొమురవెల్లి మల్లన్న స్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సారి జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పుట్ట మధూకర్ మంథని నియోజక వర్గం నుంచి అధిక మెజారిటీతో గెలవాలని కోరుతూ పూజలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో శ్రీ మల్లికార్జున స్వామి అఖిల భారత మున్నూరు కాపు నిత్య అన్నదానం సత్రం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పు రవీందర్ పటేల్, సర్పంచ్ ఉప్పు సుగుణ శ్రీనివాస్, నాయకులు దండే ఓదెలు, తాటి నగేష్, ఉప్పు సునీల్, తూముల ప్రణీత్ తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల కేంద్రానికి చెందిన నూనె స్వప్న ఇటీవల అనారోగ్యానికి గురి పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా, 15వేల సిఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు అయ్యింది. ఈ మేరకు ఆదివారం ముత్తారం మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు చేతుల మీదుగా చెక్కును నూనె స్వప్నకు అందజేశారు. అదేవిధంగా మైదంబండ గ్రామానికి చెందిన ఎర్రం రామమ్మకు 18వేల రూపాయల చెక్కు మంజూరు కాగా, సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు రావుల సతీష్, వార్డు మెంబర్లు సంకె అశోక్ కుమార్, బేద సంపత్, కేతిరి మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షులు అలువోజు రవీందర్, నాయకులు ఇనుముల కుమార్, ఇనుముల శ్రీను, మైదంబండలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రం శారదా సదానందం, ఎంపిటిసి బియ్యాన్ని శ్యామల సదానందం, నాయకులు గంగ వెంకట రెడ్డి, ఎర్రం రాజు, బియ్యాన్ని పోచమల్లు, మల్లయ్య తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం కాశిపల్లి గ్రామానికి చెందిన యాదవ కులస్తులు, ముదిరాజ్, పద్మశాలి కులాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ఎఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో సల్లూరి కిట్టు యాదవ , భాషవేన అశోక్ యాదవ్, సొప్పరి ఎల్లయ్య, బాషవేన రాజ్‌కుమార్ యాదవ్, కూకట్ల తిరుపతి యాదవ్, ఏడు మేకల కుమార్, ఏడు మేకల రాజయ్య, సల్లూరి రమేష్, బాషవేన ఐదాలు యాదవ్, జెల్ల ఐలయ్య యాదవ్, భాషవేన కుమార్ యాదవ్, జంగా తిరుపతి యాదవ్, ఏడు మేకల కుమార్ యాదవ్, గాదె ఐలయ్య, సల్లూరి రమేష్, అబ్బు మల్లారెడ్డి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, నాయకులు మోహన్ రెడ్డి, వంజాల కుమారస్వామి, వంగల జగన్ రెడ్డి, దశరథం, రాంబాబు, మాదాసి రాజయ్య, గోడేటి హరీష్ తదితరులున్నారు.

## ఘనంగా ఐలమ్మ వర్ధంతి వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.



చిట్యాల ఐలమ్మ వర్ధంతి వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఐలమ్మ తెలంగాణ ఉద్యమంలో పోరాడిన స్ఫూర్తిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# బీసీలను మభ్యపెడుతూ అధికార పీఠం మీద కూర్చుంటున్న అగ్రవర్ణాలు

**- బిఎస్పి పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేష్**

జూలపల్లి,ప్రభాతవార్త :



స్కీముల పేరుతో బీసీలను మభ్యపెడుతూ అధికార పీఠం మీద కూర్చుంటున్న అగ్రవర్ణాలు, ఆదివారం రోజున జూలపల్లి మండలంలోని కుమ్మరికుంట గ్రామంలో 36వ రోజు మన ఊరు - మన ఉష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిఎస్పి పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ హాజరై గడపగడపకు ఏనుగు గుర్తును పరిచయం చేస్తూ, బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు దోపిడిని ఎండగాడుతూ, ప్రజల సభస్యలు అడిగి తెలుసకుంటూ బిఎస్పి ప్రభుత్వం లోకి వస్తే అందించే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం తోట వెంకటేష్ మాట్లాడుతూ ఈ బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు బిసిలపై కపట ప్రేమ చూపిస్తున్నాయని, కేవలం బిసిలను ఓటర్లుగానే చూస్తున్నారే తప్ప అధికారం దిశగా ఎదగనివ్వట్లేదని అన్నారు. బిసిలకు న్యాయం చేసే ఏకైక పార్టీ బహుజన్ సమాజ్‌పార్టీ అని రానున్న ఎన్నికల్లో బిసిలకు బిఎస్పి నుండి 70 అసెంబ్లీ సీట్ల వరకు ఇస్తామని బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నియోజకవర్గ మహిళా కన్వీనర్ అముదల అరుణ, నియోజకవర్గ కో కన్వీనర్ దేశబోయిన అఖిల, జూలపల్లి మండల అధ్యక్షులు సిపెల్లి కొమురయ్య, మండల ఉపాధ్యక్షులు కత్తెర్ల లక్ష్మణ్, మండల కోశాధికారి చిన్న మల్లేశం, కాల్వశ్రీరాంపూర్ మండల అధ్యక్షులు కుమ్మరి కుంట రవికుమార్, సుల్తానాబాద్ మండల కోశాధికారి అల్లేపు చంద్రశేఖర్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ దేవాలయానికి భూమి పూజ

రామడుగు ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని తాటి వనంలో గౌడ సంఘం అద్వర్యంలో నిర్మిస్తున్న రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయానికి ఆదివారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ భూమి పూజ చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి దీవేనలతో ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిగా కెసిఆర్‌ను గెలిపించాలని కోరారు. గీత కార్మికుల కోసం రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని వాటిని సద్వినియోగం చేసుకోని గీత కార్మికులు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పంజాల ప్రమీల జగన్‌మోహన్ గౌడ్, సింగిల్ విండో చైర్మెన్లు వీర్ల వెంకటేశ్వర్‌రావు, ఒంటెల మురళీకృష్ణారెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యాఓఉలు పూరెల్ల గోపాల్‌గౌడ్, మాజీ ఎంపిపి మర్కొండ కిష్టారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి, కలిగేటి లక్ష్మణ్ గౌడ్ సంఘం సభ్యులు గోనెపల్లి రాజయ్య, అనుపురం తిరుపతి, పొన్నం సత్తయ్య, అనుపురం వీరయ్య, అనుపురం రాజేశం, పంజాల శ్రీనివాస్, పొన్నం శంకరయ్య, పూరెల్ల తిరుపతి, గోనేపల్లి



లచ్చయ్య, పర్శరాములు, యువకులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి



చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో యువజన సంఘం సభ్యులు చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా యువజన సంఘం ప్రెసిడెంట్ వనపర్తి అనిల్ కుమార్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన యోదురాలు చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ కార్య క్రమంలో రజక యూత్ అద్యక్షులు వనపర్తి వెంకటేష్, ఉపాధ్యాక్షులు రామడుగు చంద్ర శేఖర్, రామడుగు ప్రశాంత్, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ బీసవేని రాజశేఖర్, కునమల్ల చంద్రయ్య, యూత్ స భ్యులు పాలమాకుల వెంకటేష్, రామడుగు ప్రవీణ్, రామడుగు రాజయ్య, పాలమాకుల హన్మంతు, రామడుగు రాజేశం, రామడుగు ప్రశాంత్, రామడుగు ప్రవీణ్, వనపర్తిసాయి, వేదిర అజయ్, రామడుగు శేఖర్, వనపర్తి కార్తిక్, పాలమాకుల రామ్, లక్ష్మణ్, రాగల్ల సాయి, రాగల్ల గణేష్, రామడుగు కౌశిక్, రామడుగు అంజి, చీకటి వినయ్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని కిష్టంపేట గ్రామానికి చెందిన పురుషోత్తం సదయ్య, బేతు కళావతి వేరువేరుగా అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం మృతుల కుటుంబాలను ఎంపిపి నూనెటి సంపత్‌యాదవ్ పరామర్శించి సదయ్య కుటుంబానికి 2 వేల ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట నాయకులు దానవేన రవీందర్, చిక్కుల సాంబయ్య, అనవేణ సురేష్, పురుషోత్తం రామస్వామి, రవి, తదితరులు ఉన్నారు.

# తెలంగాణ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త :



తెలంగాణ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు, ఆదివారం రోజున జూలపల్లి మండలంలోని వడ్కాపూర్ గ్రామంలో రజకసంఘం ఆధ్వంర్యంలో చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి వేడుకలని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఎర్రోళ్ల రాములు, రజక సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు కూన్ రాజుల, రాజయ్య, నాయకులు అడవాలతిరుపతి, బొల్లంతయ్య, ఆరికస్వామి, అనుగోని శ్రీనివాస్, మొగురం అంజయ్య, కన్నం రామ్ నాయకులు కొమ్మ జోగయ్య, కంది దేవయ్య, కనకయ్య, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

## గామ సభలోనే గృహలక్ష్మి లబ్దిదారులను ఎంపిక చేయాలి

రామడుగు ప్రభాతవార్త:

ఇల్లులేని నిరుపేదల కోసంప్రభుత్వం అందిస్తున్న గృహలక్ష్మి పథకంలో భాగంగా అర్హులైన లబ్దిదారులనుగ్రామసభలోనే ఎంపికచేయాలని గోపాల్‌రావుపేట సర్పంచ్ కర్ర సత్యప్రసన్న వెంకటరామ్‌రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. గృహలక్ష్మి లబ్దిదారులను ఎంపిక చేసే సమయంలో గ్రామ సభ నిర్వహించి నిరుపేదలను వితంతు మహిళలను ఎంపిక చేయాలని బిసి బందును బిఆర్ఎస్ కార్యకర్తలకు నాయకులు చెప్పినవారికే ఇచ్చినట్లుగా కాకుండా లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే గృహలక్ష్మి లబ్దిదారుల పేర్లు బిఆర్ఎస్ నాయకుల ఇంట్లలో పైరవీలు జరుగుతున్నాయని సంబంధిత అధికారులు విచారణ చేసి క్రమ శిక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణ పరిధిలోని శ్రీ అభయంజనేయ స్వామి దేవస్థానం బిసి కాలని నూతన కమిటిని అదివారం రోజున ఎన్నుకున్నారు. గౌరవ అద్యక్షులుగా చెట్టిపల్లి రామయ్య, అద్యక్షులుగా దూస శంకరయ్య, ఉపాధ్యాక్షులుగా దండె మహేష్, చెట్టిపల్లి వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శిగా మారంపెల్లి నాగభూషణం, సహాయ కార్యదర్శి కట్ల వేణు, క్యాషియర్‌గా పెంటి పరమేష్, ముఖ్య సలహాదారులుగా రేణికుంట రాజయ్య, దండె కొంరయ్య, దూస వేణుగోపాల్, అడెపు గంగరాజు, సామల గౌరయ్య, కార్యవర్గ సభ్యులుగా దండె ఆనంద్, గంద వేణు, చెట్టిపల్లి శ్రీనివాస్, అడిగొప్పుల రమేష్, దండె సురేష్, కొక్కుల శ్రీనివాస్, అడెపు మహేష్, పోతు శ్రావణ్, సామల శ్రీకాంత్‌లు ఎన్నికయ్యారు.

## క్రీడాకారులకు టీ షర్టుల పంపిణి

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని క్రీడాకారులకు సామాజిక సేవకుడు కొత్తూరు మహేష్ టీ షర్టులను పంపిణి చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో రాణించి మండలానికి మంచి పేరు తీసుకురావాలని, భవిష్యత్తులో మరింత సహాకారం అందిస్తానని తెలిపారు. ఆయన ఇలాంటి కార్యక్రమాలతో పాటు సామాజిక సేవలో పాల్గొనడం పట్ల అథితులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మెన్ పురం రాజేశం, కౌన్సిలర్ కొట్టె అశోక్, చుప్ప శ్రీనివాస్, కళ్యాణపు శ్రీనివాస్, క్రీడాకారులు చోటు, సాయివరుణ్, అజయ్, రాకేష్, శ్రీను, రమేష్, ఋషాంత్, ఉపేందర్, ఆకాష్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ ఇంటర్ లో స్పాట్ అడ్మిషన్లకు ఆహ్వానం

**- ప్రిన్సిపాల్ ఎండి. జావిద్**

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని తెలంగాణ స్టేట్ మోడల్ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ లో మొదటి సంవత్సరంకు సంబంధించిన బైపిసి, ఎంపిసి, ఎంఈసి, సీఈసి గ్రూపులలో సీట్ల భర్తీ కోరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎండి. జావిద్ తెలిపారు. ఇంటర్మీడియట్ లో బాలికలకు హస్టల్ సౌకర్యం కలదని, విద్యార్ధులకు అన్ని సౌకర్యాలు కలవని అర్హులైన విద్యార్ధిని, విద్యార్ధులు నేరుగా వచ్చి మోడల్ జూనియర్ కాలేజీలో అడ్మిషన్ తీసుకోగలరని తెలిపారు.



# ప్రజా నాయకుడికి పెరుగుతున్న ప్రజాదరణ...

## - నియోజకవర్గంలో డాక్టర్ గోలి మోహన్ విస్తృత పర్యటన

*వేములవాడటౌన్, ప్రభాతవార్త :*

ప్రజా సేవయే పరమావధిగా రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయాలనుకుని ప్రజల మనిషిగా మన్ననలు పొందిన డాక్టర్ గోలి మోహన్‌కు రోజు రోజుకు ప్రజాదరణ పెరిగిపోతోంది. వేములవాడ నియోజకవర్గంలో అనేక గ్రామాల్లో పర్యటించి ఒక బీసీ బిడ్డగా అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటూ నియోజకవర్గంలోని ప్రతిఒక్క కుటుంబానికి అండగా ఉంటూ యువతకు సరైన మార్గంలో



ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, గల్ఫ్ కార్మికులకు భరోసానిస్తూ అన్ని వర్గాల మెప్పు పొందుతున్నారు. వేములవాడ శాసన సభ్యునిగా పోటీ చేయాలనే కృత నిశ్చయంతో ఉన్న గోలి మోహన్‌కు ప్రజల నుండి మద్దతు పెరగడంతో కార్యకర్తలు, ప్రజలు మహిళలు, అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గోలి మోహన్ మాట్లాడుతూ తుదిశ్వాస ఉన్నంత వరకు ప్రజాసేవ చేస్తానని, నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో తిరిగి ప్రజల అవసరాలు తెలుసుకుని మీ పిల్లల భవిష్యత్తుపై ముందుకు వస్తున్నానని మనలాంటి మధ్యతరగతి వారిని ఎవరూ పట్టించుకోరని అందుకే మీ భవిష్యత్తు నాది అంటూ భరోసా ఇస్తున్నారు. త్వరలో అందరి మద్దతుతో ఒక మంచి నిర్ణయం తీసుకుని ముందుకు సాగుదామని, మీ ప్రేమానురాగాలు ఎల్లవేళలా ఉండాలని నన్ను మీ బిడ్డగా ఆశీర్వదించి ముందుకు నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో ఐలమ్మ కాంస్య విగ్రహాన్ని ప్రతిష్టించాలి

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండల కేంద్రంలో తెలంగాణ వీరనారి చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్స వాలు ఆదివారం నుండి ప్రారంభించడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఐలమ్మ వర్ధంతి సభలు, 12వ తేదీన జిల్లా వ్యాప్తంగా బైక్ ర్యాలీ, సెప్టెంబర్ 17 ముగింపు సందర్భంగా



సిరిసిల్ల పట్టణం బివైనగర్‌లో బహిరంగ సభ వీర తెలంగాణ వీధి నాటిక ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందన్నారు. భూమి కొరకు, భుక్తి కొరకు తెలంగాణ విముక్తి కొరకు కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిజాం నిరంకుశ ప్రభుత్వం రజాకర్లతో దొరలు భూస్వాములతో తెలంగాణ ప్రజలపై చేసిన దౌర్జన్యాలకు వ్యతిరేకంగా వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం చేసిందన్నారు. తెలంగాణను నైజాం నిరంకుశ పాలన నుండి విముక్తి చేసింది కమ్యూనిస్టులే అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి, కోడం రమణ, సూరం పద్మ, శ్రీరాం, సదానందం, ఎలిగేటి రాజశేఖర్, శ్రీరాం రమేష్, చంద్ర కనకయ్య, రాందాస్ స్వప్న, దాసరి రూప, బెజిగం సురేష్, కంది మల్లేశం, సందుపట్ల పోచమల్లు పాల్గొన్నారు.

# స్ఫూర్తి ప్రదాత చిట్యాల ఐలమ్మ: మానస

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండల కేంద్రంలో ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి ఆధ్వర్యంలో చిట్యాల(చాకలి) ఐలమ్మ 38వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ప్రజాప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ బడుగు, బలహీన వర్గాల ప్రజలకు స్ఫూర్తి ప్రదాత అన్నారు. చిట్యాల ఐలమ్మను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పడగల



మానస రాజు, సర్పంచ్ అంకారపు అనిత రవీందర్, ఎంపిటిసి కోడి అంతయ్య, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గజబీంకార్ రాజన్న, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సద్ద రోజ, జాగృతి మండల అధ్యక్షులు కందుకూరి రామాగౌడ్, వార్డు సభ్యులు రెడ్డి పర్శరాములు, ఆసాని లక్ష్మారెడ్డి, సల్లంగుల బాలకిషన్, క్యారం జగత్, గ్రామశాఖ అధ్యక్షుడు బండి జగన్, హమీద్, మహిళా నాయకురాలు కోడం సంధ్యారాణి, నాయకులు ఆసాని శ్రీకాంత్‌రెడ్డి, సులుగొండ శ్రీనివాస్, నేరెళ్ల అనిల్‌గౌడ్, వెంగళ రమేష్, కొండన్నపేట ఆంజనేయులు, అంకారపు మహేష్, పసుల దుర్గయ్య, అంకారపు మహేందర్, రజక సంఘం నాయకులు బాలయ్య, రామచంద్రం, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ జెండా పండుగ...



*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండలంలోని రామన్నపల్లె, నర్సింహులపల్లె గ్రామాల్లో పార్టీ జెండా పండుగ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్‌రెడ్డి జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేకే మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్‌కు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే అధికారం అని పేర్కొన్నారు. అనంతరం రెండు గ్రామాల్లో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు జలగం రవీణ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు లింగాల భూపతి, సూర దేవరాజు, గుగ్గిల శ్రీకాంత్, మునిగల రాజు, బాలు, బాలసాని శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి టికెట్‌కై జువ్వాడి దరఖాస్తు

*వేములవాడటౌన్, ప్రభాతవార్త :*



మల్కాజిగిరి అసెంబ్లీ స్థానాలకు బిజెపి టికెట్‌ను ఆశిస్తూ జువ్వాడి వెంకటేశ్వర్‌రావు ఆదివారం హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. చందుర్తి మండలం మూడపల్లి అనంతపల్లి గ్రామానికి చెందిన వెంకటేశ్వర్‌రావు విద్యార్థి దశ నుండే భారతీయ జనతా పార్టీ విద్యార్థి విభాగం ఏబీవిపి నాయకుడిగా పనిచేసి గత 15 సంవత్సరాలుగా పార్టీలో కొనసాగుతూ వస్తున్నారు. హైదరాబాద్‌లో హైకోర్టు న్యాయవాదిగా పనిచేసిన బిజెపి పార్టీలో కొనసాగుతూ గడిచిన ఎన్నికల్లోను మల్కాజిగిరి టికెట్ ఆశించారు. వేములవాడ ప్రాంత ప్రజలకు సుపరిచితుడు కావడంతో వేములవాడ టికెట్‌ను ఆశిస్తూ దరఖాస్తు చేయడం చర్చనీయాంశంగా మారింది.

## గుండెపోటుతో దుబాయ్‌లో యువకుడు మృతి

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

మండలంలోని మండేపల్లి గ్రామానికి చెందిన లింగం పర్శరాములు (38) గత నాలుగు సంవత్సరాలుగా దుబాయ్‌లో అల్జమాల్ కంపెనీ లేబర్ వీసా పనికోసం వెళ్లాడు. జులై మాసంలో 9వ తేదీన దుబాయ్‌కి వెళ్లాడు. శనివారం డ్యూటీకి వెళ్లగా పని ప్రదేశంలో అకస్మాత్తుగా గుండెపోటుకు గురయ్యాడు. మృతునికి కూతురు జశ్విత, తేజ, భార్య అనూషలు ఉన్నారు. తల్లిదండ్రులు వృద్దాప్యంలో ఉన్నారు. మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చేలా ఏర్పాటు చేయాలని మంత్రి కేటీఆర్‌ను కుటుంబ సభ్యులు, వేడుకుంటున్నారు.

# వేములవాడ వార్త

## అంగన్వాడీ టీచర్ల సమ్మె పోస్టర్ ఆవిష్కరణ



*వేములవాడటౌన్, ప్రభాతవార్త :*

వేములవాడ పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద అంగన్వాడీ టీచర్ల సమ్మె పోస్టర్‌ను ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కదారి రాములు ఆధ్వర్యంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని, సమాన వేతనం ఇవ్వాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేటప్పుడు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని కాంట్రాక్టు పద్ధతిలో ఉన్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామన్న హామీలు ఎన్నికల వరకే పరిమితమైపోయాయన్నారు. ఇచ్చిన హామీలను మరిచిన ప్రభుత్వాలు వెంటనే వారి న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించాలని అలాగే ఏఎన్ఎంలు, ఎన్‌హెచ్ఎంలు సెకండ్ ఏఎన్ఎం లీవర్స్ దేవస్థానం కార్మికులు మున్సిపాలిటీ కార్మికులు, హోంగార్డులాంటి ఉద్యోగులను కాంట్రాక్టు బేసిక్ రద్దు చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లా దేవరాజ్, శ్రీను, గాజుల దుర్గయ్య, బాబా, బాలయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

## వేములవాడ బిజెపి టికెట్‌కై పెరుగుతున్న దరఖాస్తులు...

*వేములవాడటౌన్, ప్రభాతవార్త :*



వేములవాడ నియోజకవర్గం నుండి బిజెపి పార్టీ నుండి టికెట్ ఆశిస్తున్న వారి సంఖ్య నానాటికి పెరుగుతుంది. ఇప్పటికే పలువురు పార్టీ సీనియర్ నాయకులు బిజెపి టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. తాజాగా వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బిజెపి మహిళా మోర్చా నాయకురాలు మందాడి పద్మ మహేశ్వర్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ కార్యాలయంలో దరఖాస్తు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిజెపి మహిళా మోర్చా నాయకురాలిగా పలు కార్యక్రమాలు చేస్తూ మహిళలకే కాకుండా పార్టీ ఏ కార్యక్రమాలు ఇచ్చినా పూర్తి బాధ్యత వహించి కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఏవిధంగా మోసం చేస్తున్నారనే విషయాన్ని మీడియా ముఖంగా ప్రశ్నించారు. బిజెపి మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాదయాత్రలో పాల్గొన్నట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా యునివర్సిటీ నుండి పద్మా మహేశ్వర్‌రెడ్డి ఉద్యమ సమయంలో చురుగ్గా పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండలంలోని జిల్లెల్ల, మండేపల్లి, మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రజాప్రతినిధులు, నాయకులు, రజక సంఘం సభ్యులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ వీరనారి అని అన్నారు. ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్ల మధు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పూసపల్లి సరస్వతి, ప్యాక్స్ చైర్మన్లు బండి దేవదాస్, కోడూరు భాస్కర్, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు దుబ్బాక రమేష్, ఎంపిటిసి వెంకట్‌రావు, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గనప మదన్‌రెడ్డి, బుస్స లింగం, నక్క రవి, మండల ఉపాధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి పర్శరాములు, కోశాధికారి రాజు, జిల్లా ఇంచార్జి దుబ్బాక శ్రీనివాస్, జిల్లా కోఆర్డినేటర్ తిరుపతి, మండల యూత్ అధ్యక్షుడు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలి

### - జడ్పీ చైర్మన్ పుట్ట మధు

మంథని - ప్రభాతవార్త

దొరల భూస్వామ్య వ్యవస్థపైన ఎదురుతిరిగి పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రతి ముందుకు సాగాలని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. ఆదివారం చాకలి ఐలమ్మ 38 వర్ధంతిని పురస్కరించుకుని పట్టణలోని చాకలి ఐలమ్మ విగ్రమానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాటా ్లడుతూ అనాటి దొరతనాన్ని భూసామ్య వ్యవస్థను ఎదుర్కొని పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అన్నారు. నేటి తరం ఆమెను స్ఫూ ్ర్తిగా తీసుకోవాలన్నారు. బడుగు బలహీన వర్గాల వారు ఐక్యంగా ఉండి వారి హక్కుల సాధనకోసం ఉద్యమించాలన్నారు. మంథని నియోజకవర్గంలో బహుజను చరిత్రను ఇక్కడి ప్రజలకు పరిచయం చేశామన్నారు. దీనిలో భాగంగానే మంథనిలో అనేక మంది బహుజన దళిత నాయకుల విగ్రహాలను ఏర్పాటు చేశామన్నారు. బిసికి అధికారం వస్తే బహుజనులకు ఏవిధంగా న్యాయం జరుగుతుందో తాము చూపెట్టామన్నారు. నియోజకవర్గంలోని బహుజనులు అందరు ఓటు విషయంలో ఆలోచించాలన్నారు. ఎవరు బహుజనుల పక్షాన ఉంటారో ఎవరు పదవులకోసం ఆరాట పడుతున్నారో తెలుసుకోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో మంథని నియోజకవర్గం ప్రజలు అంబేద్కర్కల్పిలచిన ఓటు విషయంలో జాగ్రత్తగా ఉపయోగించుకోవాలన్నారు. మంథనిలో త్వరలో మాజీ సర్పంచ్ ముక్కా వీరరాఘవులు, మాజీ ఎమ్మెల్యే గులుకోట శ్రీరాములు విగ్రహాలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తితో నేటి యువతరం అన్ని రంగాల్లో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో చాకలి ఐలమ్మ మనుమడు చిట్యాల రామచంద్రం, మున్సిపల్ చైర్పర్సన్ పుట్ట శైలజ, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్లాల్, ఎంపిపి కొండ శంకర్, సింగిల్విండో చైర్మన్ కొత ్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, బిఆర్ఎస్ మండల అద్యక్షుడు ఏగోలపు శంకర్గౌడ్, నాయకుడు తగరం శంకర్లాల్, ప్రోగ్రాం కన్వీనర్ పోతరాజు సమ్మయ్యతో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు రజక సంఘం నాయకులుత పాల్గొన్నారు. ఈ సందర్బంగా పలువురికి రజక సంఘం ఆధ్వర్యంలో సన్మానం చేశారు.



# ఇల్లులేని వారి అంతిమ కార్యక్రమాల కోసం ముక్తి ఆశ్రమ్ ప్రారంభం

మంథని - ప్రభాతవార్త

మంథని ప్రాంతంలో ఇల్లులేని నిరుపేదలు వారి కుటుంబలో ఎవరైన మరణిసే ్త అంతిమ సంస్కారాలకు స్థలం లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో పుట్ట లింగమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో గోదావరిరోడ్డులో వారి కోసం ముకి ్త ఆశ్రమ్ను ఆదివారం జడ్పీ చైర్మన్ పుట్ట మదు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని ప్రాంతంలో అనేకమంది స్వంత ఇల్లులేక వారి కుటుంబలో ఎవరైన చనిపోతే దహనసంస్కారాలు చేయటానికి బందువులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆచార వ్యవహారాల పేరుతో కిరాయి ఇంటి వారు బయటకు పంపించటంతో గోదావరితీరంలో శవం పెట్టుకున్న సందర్బాలు ఉన్నాయని ఆయన అన్నారు. మంథని ప్రాంతానికి చెందిన వారు ఇలాంటి ఇబ్బందులు పడకుండా వారికోసం పుట్ట లింగమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో ముకి ్త ఆశ్రమ్ ఏర్పాటు చేశామన్నారు. ఇక్కడ ఇల్లులేని వారు తమ కుటుంబ సభ్యులు మరణిస్తే శవాన్ని పెట్టుకోవచ్చునని అదేవిధంగా 11రోజుల కార్యక్రమాలు నిర్వహించు కోవచ్చునన్నారు. కేవలం కరంటు ఛార్జీలుచెల్లిస్తే సరిపోతుందన్నారు. పేదవారు కరంటు ఛార్జీలు చెల్లించనవసరం లేదన్నారు. మంథని నియోజకవర్గంలోని పేవారికి తమ కుటుంబం ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించటం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ పుట్ట శైలజ, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్లాల్, ఎంపిపి కొండ శంకర్, సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఏగోలపు శంకర్గౌడ్, తగరం శంకర్లాల్ తదితరులు పాల్గొన్నారు.



# నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ

మంథని - ప్రభాతవార్త

భూమి కోసం భుక్తికోసం పీడిత ప్రజల విముక్తి కోసం పోరాటం చేసిన వీరవనిత చాకలి ఐలమ్మ అని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. ఆదివారం ఎమ్మెల్యే శ్రీదర్బాబు ఆదేశాల మేరకు క్యాంపు కార్యాయలంలో చాకలి ఐలమ్మ 38వ వర్దంతి వేడుకలను నిర్వహించారు. ఈసందర్బంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పెత్తందారుల వ్యవస్థను రూపుమాపటానికి ప్రాణత్యాగం చేసిన వీరవనిత అన్నారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రభుత్వం చేపట్టుతున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పెంద్రు రమసురేష్రెడ్డి, చొప్పకట్ల హన్మంతరావు, సింగిల్విండో డైరక్టర్ రావికంటి సతీష్, కాంగ్రెస్ నాయకులు జంజర్ల శేఖర్, గోటికార్ కిషన్, అజీంఖాన్, దోరగోర్ల శ్రీనివాస్, మాచిడి రవితేజగౌడ్, వేలు ్పల రాజు, తోకల మల్లేష , లైశెట్టి రాజు, మంథని సురేష్, ఆరెల్లి కిరణ్గౌడ్, నాగుల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మ పోరాటాలు మరువలేనివి

సైదాపూర్, ప్రభాత వార్త:

చాకలి ఐలమ్మ పోరాటాలు తరాలు మారిన మరువలేనివని రాష్ట్ర ఎంపిపిల ఫోరం అధ్యక్షులు స్థానిక ఎంపిపి సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆయనతో కలిసి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సోమారావు రాజయ్య ఆదివారం సైదాపూర్ మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చాకలి ఐలమ్మ అనేక ఇబ్బందులను ఎదుర్కొని వాటిని లెక్క చేయకుండా పేద ప్రజల కోసం ఉద్యమాలు చేశారన్నారు. ఆమె త్యాగాలు మరవలేనివని అన్నారు. ఆమె చూపిన మార్గాన్ని నేటి యువకులు ఆచరించి ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలని అన్నారు. కార్యకర్తలు ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేయాలని అన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు. పార్టీ బలోపేతంకు పాటుపడాలన్నారు. రాష్ట్రంలో వేగంగా రాజకీయాలు మారుతున్నాయని కార్యకర్తలు ఎప్పటికప్పుడు అధ్యాయనం చేసి ప్రజలను చైతన్య పరచాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని వాటిని ప్రజలకు అందేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సి సెల్ అధ్యక్షులు ఎలుకపల్లి రవీందర్, వెన్నంపల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అరవింద్, సీనియర్ నాయకులు తొంటా రజనీకాంత్, అందే వెంకటేశ్వర్ రావు, మోహన్ రావు, మాచర్ల నారాయణ, యూత్ నాయకులు సురేష్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# మంథని వార్త

# టిపిసిసి మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి జమీల్కు సన్మానం

మంథని - ప్రభాతవార్త



టిపిసిసి రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శిగా నియమితులైన జమీల్ అహ్మద్ను ఆదివారం రాష్ట్ర గౌడహక్కుల సమితి కార్యదర్శి మాచిడి రవితేజగౌడ్ సన్మానించారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జమీల్ అహ్మద్ను సన్మానించారు. ఈ సందర్భంగా జమీల్ అహ్మద్ మాట్లాడుతూ తనపైన నమ్మకంతో ఏఐసిసి కార్యదర్శి శ్రీధర్బాబు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని కాం గ్రెస్ పార్టీ కోసం మైనార్టీల ఐక్యత కోసం కృషిచేస్తానన్నారు.ఈ కార ్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోటికార్ కిషన్, ఆజీంఖాన్,జంజర్ల శేఖర్, ఎరుకల ప్రవీణ్, రావికంటి సతీష్, వేలు ్పల రాజు, దోరగోర్ల శ్రీనివాస్, కుడుదుల వెంకన్న, భీముని లింగయ్యగౌడ్,ఉరుగొండ గణేష్ సద్వలి, నరెడ్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

రుద్రంగి, ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రుద్రంగి మండల రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిధిగా ఎంపిపి గంగం స్వరూప మహేష్ పాల్గొని రజకులతో కలిసి చిట్యాల ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ.... భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి,మహిళా చైతన్యానికి ప్రతిక చాకలి ఐలమ్మ అని అన్నారు. ఐలమ్మ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం, వార్డు మెంబర్ చెప్యాల గణేష్, బిఎస్పి నాయకుడు సుంచు అనిల్, రజక సంఘు మండల అధ్యక్షుడు లింగంపల్లి గంగాధర్, లంకదాసరి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు అరిపల్లి భూమయ్య, లింగంపల్లి శంకర్, గంగరాజం, నరేష్, లంకదాసరి నారాయణ, తూర్పువాడ, పడమర వాడ రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో నైపుణ్యాన్ని పెంచుకోవాలి

### జడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి

శంకరపట్నం, ప్రభాత వార్త:

యువత క్రీడల్లో నైపుణ్యాన్ని పెంచుకుంటే శారీరక ఆరోగ్యంతో పాటు మానసికంగా ఉల్లాసాన్ని ఇస్తుందని జడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం తాడికల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ కీసర సుజాత సంపత్ ఆధ్వర్యంలో క్రికెట్ ట్యాగ్ ఆఫ్ వార్ క్రీడలు నిర్వహించారు. జడ్పిటిసి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం పెంపొందిస్తున్నారన్నారు. గ్రామ సర్పంచ్ సుజాత సంపత్ మాట్లాడుతూ.... యువతను క్రీడాకారులుగా ప్రోత్సాహించేందుకు ఈ క్రీడ నిర్వహిస్తున్నామని రానున్న రోజుల్లో తప్పక క్రీడలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ సర్పంచ్ కీసర సుజాత సంపత్, మండల అధ్యక్షులు గంట మైపాల్, హుజురాబాద్ మార్కెట్ కమిటీ వైస్



చైర్మన్ చౌడమల్ల వీరస్వామి, సహకార సంఘం వైస్ చైర్మన్ నరహరి రమణా రెడ్డి, టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు దొంగల సతీష్, కారోబార్ రాణవేణి ఓదేలు, నాయకులు కోడూరు వీరస్వామి, నర్సయ్య, క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు సమర్పించిన ముత్యాల గాంధీ యాదవ్

సైదాపూర్, ప్రభాత వార్త:

గత 20 సంవత్సరాలుగా సీనియర్ బిజెపి నాయకులు ముత్యాల గాంధీ యాదవ్ ఆదివారం హైదరాబాద్ లోని నాంపల్లి బిజెపి రాష్ట్ర కార్యాలయంలో హుస్నాబాద్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని దరఖాస్తు సమర్పించారు. ఇరవై సంవత్సరాలుగా నుండి భారతీయ జనతాపార్టీకి విధేయుడిగా ఉంటూ, పార్టీ అధిష్టానం పిలుపు మేరకు అన్ని కార్యక్రమాలతో పాల్గొంటూ పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఒక సీనియర్ కార్యకర్తగా పనిచేస్తున్నానని, హుస్నాబాద్ లో వివిధ సామాజిక కార్యక్రమాలతో పాల్గొంటూ పేద ప్రజలకు అండగా ఉంటున్నానని, నిత్యం సమస్యలపై అధికార ప్రభుత్వం అవినీతి పై ప్రశ్నిస్తూ జనమే ఊపిరిగా



పార్టీని బలోపేతం చేయడంలో నా వంతు పాత్ర పోషించానని, 20 ఏండ్ల నుండి జెండా తన భుజస్కందాలపై మోస్తున్నానని, అదే విధంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో బిసి సామాజిక వర్గం ఓటు బ్యాంకు ఎక్కువ ఉన్నందున బిసి వ్యక్తి అయినందున తనకు కలిసివచ్చే అవకాశం ఉంది. కావున పార్టీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని దరఖాస్తు సమర్పించారు.

## లక్ష్మీదేవిపల్లిలో ఘనంగా పోచమ్మబోనాలు

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

మండల పరిధిలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలో మూడు రోజులపాటు బొడ్రాయి భూలక్ష్మీ మహాలక్ష్మీ దేవత విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా జరిగాయి.ఆదివారం గ్రామస్తులందరూ కలిసి పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు.డీజే,డప్పు చప్పుళ్ళ చెప్పారు.మధ్య శివసత్తుల పూనకాలతో ఇంటికో బోనంతో మహిళలు అందరూ పెద్ద ఎత్తున బయలుదేరి అమ్మవారికి బోనం సమర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కరివేద పద్మజ-శ్యాంసుందర్ మాట్లాడుతూ..గ్రామంలోని ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో సంతోషంగాఉండాలని బొడ్రాయి,భూలక్ష్మీ విగ్రహాలు ప్రతిష్టించామని,ఆదివారం పోచమ్మ బోనాలు ఘనంగా



నిర్వహించినట్లు తెలిపారు.గ్రామస్తులు అందరూ అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులుచెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కరివేద సురేందర్ రెడ్డి,వార్డు సభ్యులు రమణారెడ్డి,కృష్ణారెడ్డి,అనిల్రెడ్డి,వాడ సదాకర్రెడ్డి,శ్రీనివాస్రెడ్డి, రాజిరెడ్డి,రంగారెడ్డి గ్రామస్తులు మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

చందుర్తి, ప్రభాతవార్త.



విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు చందుర్తి సంక్షేమ వసతి గృహాధికారి రవీంద్ర స్వామి అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో ఎస్సీ సంక్షేమ వసతి గృహంలో ఆదివారం విద్యార్థులకు చికెన్ బిర్యానీ అందించారు. ఈ సందర్భంగా వార్డెన్ రవీంద్ర స్వామి మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సదుపాయాలు కలిపిస్తుందని తెలిపారు. విద్యార్థులకు ప్రతీ రోజూ అల్పాహారం, స్నాక్స్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. సంక్షేమ వసతి గృహాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

### అక్రమ రేషన్ బియ్యం దందా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం: ఎస్ఐ శేఖర్

ముస్తాబాద్, ప్రభాతవార్త.



మండలంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో అక్రమ రేషన్ బియ్యం దందా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఐదు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ఎలాంటి అనుమతు లేకుండా తరలిస్తున్న బొమ్మెన సమ్మయ్య, తంగళపల్లి మండలం గండి లచ్చపేట గ్రామానికి చెందిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# ధర్మపురి వార్త

## తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి

తిమ్మాపూర్,ప్రభాతవార్త:



కరీంనగర్ కార్పోరేషన్ పరిధిలోని అలుగునూర్ ఎనిమిదవ డివిజన్ లో చాకలి చిట్యాల ఐలమ్మ వర్ధంతి వేడుకలను డివిజన్ అధ్యక్షులు తోర్తి సత్తయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి దొరల గడీలను కూల్చి వేల ఎకరాల భూమిని పేదలకు పంచిన ధీరశాలి చాకలి ఐలమ్మ అన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండోచైర్మన్ సింగిరెడ్డి స్వామి రెడ్డి,కాంగ్రెస్ నాయకులు సింగం శ్రీనివాస్,పున్నం అశోక్,తోర్తి సంతోష్,భగవాన్,అరవింద్,పున్నం రాజశేఖర్,రమేష్,అజయ్ తదితరులుపాల్గొన్నారు.

## ఎఐఎస్ఎఫ్ మండల కమిటీ ఏర్పాటు

పాలకుర్తి, ప్రభాతవార్త.



పాలకుర్తి మండల ఎఐఎస్ఎఫ్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జాలి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా జాడి సరేష్, ఉపాధ్యక్షులుగా దుర్గం లెనిన్, సహాయ కార్యదర్శి శివ క్రిష్ణ, కోశాధికారిగా అజయ్లను ఎన్నుకున్నట్లు పెద్దపల్లి ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రేణికుంట్ల ప్రీతం పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రీతం మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించాలని, విద్యార్థులకు తాగునీటితోపాటు అన్ని వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఫీజు రియంబర్స్ మెంట్, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని ఆయన డిమాండ్చేశారు.

## ఘనంగా బుగ్గ జాతర

పాలకుర్తి, ప్రభాతవార్త.

పాలకుర్తి మండలంలోని బసంతనగర్ సమీపంలోని బుగ్గ రామస్వామి క్షేత్రంలో ఆదివారం పర్యాటకులతో సందడి, సందడిగా మారింది. శ్రావణ మాసం చివరి ఆదివారం కావడంతో పర్యాటకులు పెద్ద ఎత్తున స్వామివారి దర్శనానికి వచ్చి పెద్ద ఎత్తున వన భోజనాలను ఏర్పాటు చేసుకున్నారు. పెద్దపల్లి, కరీంనగర్,



మంచిర్యాల జిల్లాల నుంచి అనేక మంది పర్యాటకులు తమ కుటుంబ సభ్యులతో బుగ్గకు రావడంతో బుగ్గ ప్రాంతమంతా సందడి, సందడిగా కనిపించింది. సుమారు 2వేల మంది పర్యాటకులతో బుగ్గ ప్రాంతం కిక్కిరిసిపోయింది. దీంతోపాటు ఆలయ ప్రాంగణంలో పెళ్లిళ్లతోపాటు ఇతర శుభ కార్యాలు కూడా జరగడంతో బుగ్గ ప్రాంతమంతా పర్యాటకులతో నిండిపోయింది.

# విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం





**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**ధర్మపురి,ప్రభాతవార్త :** విద్యార్థులు వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి చేరడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.ఎల్‌ఎం కొప్పుల స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో ట్రాస్మా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గంలోని ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు ఎల్‌ఎం కొప్పుల ట్రస్ట్ పక్షాన 530 మందికి హెల్త్ కార్డులను పంపిణీ చేశారు.కార్యక్రమానికి మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే విషయంలో ప్రైవేట్ ఉపాధ్యాయుల పాత్ర సైతం ఎంతగానో ఉందని పేర్కొన్నారు.ప్రైవేట్ ఉపాధ్యాయులకు ఎల్‌ఎం కొప్పుల ట్రస్ట్ పక్షాన హెల్త్ కార్డులు అందివ్వడం సంతోషకరమైన విషయమని అన్నారు. విద్యాభోధన అనేది ఒక సేవాభావం లాంటిదని, విద్యాభోదన చేస్తున్న వారందరూ సమాజాభివృద్ధికి ముఖ్యపాత్రులని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్‌రావు, జిల్లా అధ్యక్షులు రామారావు,డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ,భారాస ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌తోనే యువతకు భవిత

**- బిఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నేతలు**

**- గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన మంత్రి గంగుల**

**- పార్టీ బలోపేతానికి కృషి చేయాలంటూ సూచన**

**- నాకోసం మీరు ఐదు నెలలు పని చేయండి**

**- వచ్చే ఐదు సంవత్సరాలు కడుపులో పెట్టుకొని చూసుకుంటా: మంత్రి గంగుల కమలాకర్**





**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** బీజేపీ నుండి బిఆర్ఎస్‌లోకి వచ్చిన వారికి రాజకీయ భవిష్యత్తు నా బాధ్యత అని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. వారికి అండగా ఉండడంతో పాటు పార్టీలో సముచిత స్థానాన్ని కల్పిస్తామన్నారు. ఆదివారం స్థానిక గోపికృష్ణ ఫంక్షన్ హాల్‌లో బీజేపీ, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంథేన కిరణ్ ఆధ్వర్యంలో గోస్కుల మహేష్, పరంకుశం త్రినాధ్ శీలం అజయ్, చిగుర్ల అజయ్ పెట్టెం సుధాకర్, ప్రకాష్ ఆచార్య, బూర్ల హేమంత్, ప్రసన్న కృష్ణ, రాజు, శ్యామ్‌లతో పాటు 300 మంది హిందూ వాహిని, బీజేవైఎంలకు చెందిన కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ హాజరై, పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్‌కి, బీజేపీలో చేరిన మంతెన కిరణ్ బందం భారీ గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల మాట్లాడుతూ.. బీజేపీలో పార్టీ కోసం కష్టపడి వారికి సరైన గుర్తింపు లభించడం లేదని, వారు ఆత్మగౌరవం కోసం బిఆర్ఎస్‌లోకి వస్తున్నారని అన్నారు. మీరు నాకోసం ఐదు నెలల పాటు కష్టపడితే, నేను 5 సంవత్సరాల పాటు మిమ్మల్ని కడుపులో పెట్టుకుని చూసుకుంటానని హామీ ఇచ్చారు. మరోసారి నా చేతుల ను బలోపేతం చేస్తే రెట్టించిన ఉత్సాహంతో పనిచేసి, కరీంనగర్‌ని మరింత గొప్పగా తీర్చిదిద్దుతానన్నారు. బీజేపీ నుండి బీఆర్ఎస్‌లకి వచ్చిన కార్యకర్తల రాజకీయ భవిష్యతున వారి భద్రత నా బాధ్యతే అని అన్నారు. వారికి అన్ని రకాలుగా అండగా ఉండి, తగురీతిలో గౌరవించుకుంటామన్నారు. తెలంగాణ రాక ముందు వచ్చిన తరావ్త పరిస్థితులు వేరుగా ఉండేవని, గత పాలకులకు కరీంగనర్‌ని అభివృద్ధి చేయాలనే మనసు రాలేదన్నారు. అనంతరం మంథెన కిరణ్ మాట్లాడుతూ.. అభివృద్ధికి ఆకర్షితులమై బిఆర్ఎస్‌లో చేరామన్నారు. ఈ ఎన్నికల్లో మంత్రి గంగుల కమలాకర్ గెలుపు నల్లేరుపై నడకేనని, ప్రతిపక్షాల డిపాజిట్లు కొల్లగొట్టడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. మరోసారి మంత్రి గంగులను భారీ మెజార్టీతో గెలిపించుకుని, కరీంనగర్‌ని మరింత అభివృద్ధి చేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, భారాస నగర అధ్యక్షులు చల్లా హరిశంకర్, గ్రంధాలయ చైర్మన్ పొన్నం అనిల్, మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డ వేణి మధు, కార్పొరేటర్లు గందె మాధవి మహేష్, వాల, రమణారావు, దిండిగాల మహేష్, ఐలేందర్ యాదవ్, బండారి వేణు, గంట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దేశానికే దిక్సూచిగా ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**గోదావరిఖని, ప్రభాతవార్త** దేశానికే దిక్సూచిగా ముఖ్యమంత్రి కెసిఆర్ పాలన నిలుస్తోందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం అడ్డగుంటపల్లి సిరి ఫంక్షన్ హాల్‌లో గృహ నిర్మాణ సంఘం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా ఎఉమ్మెల్యే హాజరై మాట్లాడారు. గృహ నిర్మాణ కార్మికులకు రక్తాన్ని చెమటగా మార్చి తమ కుటుంబాల కోసం శ్రమిస్తారని అన్నారు. కార్మికులకు ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను ముందుగా వారికి అందేలా చూస్తానన్నారు. ప్రమాద అంచున పని చేస్తున్న భవన నిర్మాణ కార్మికులకు 2లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని తాము అందిస్తామన్నారు. లేబర్ కార్డు లేని వారికి అందిస్తానని అన్నారు. మన సంక్షేమం కోసం కృషి చేస్తున్న సిఎం కెసిఆర్‌ను హ్యాట్రిక్ సిఎం చేయాలని కోరారు. డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, నాయకులు కౌశిక హరి, కార్పొరేటర్ స్వరూప రామస్వామి, బాలరాజ్‌కుమార్, నాయకులు రామ్మూర్తి, సరోత్తం రెడ్డి, శశి కుమార్, నారాయణదాసు మారుతి, పరమేష్, సిద్దేశ్వర్, రాజు, ఓదెలు, రవి, శ్రీనివాస్ తదితరులున్నారు.



# రాజన్న క్షేత్రం... భక్తజన సంద్రం

**- భక్తుల రద్దీతో కిక్కిరిసన ఆలయ ప్రాంగణాలు**



**వేములవాడ, ప్రభాతవార్త** దక్షిణ కాశీగా పేరు గాంచిన వేములవాడ శ్రీ రాజరాజశ్వర స్వామి ఆలయం భక్త జన సంద్రంగా మారింది. ఆదివారం సెలవు దినం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. భక్తుల రద్దీతోఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. ఆలయంలోని క్యూలైన్లన్నీ భక్తులతో నిండిపోయాయి. భక్తులు ధర్మగుండం వద్ద పుణ్య స్నానాలు ఆచరించి క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. కల్యాణ కట్టలో తలనీలాలు సమర్పించుకున్నారు. ఆర్జిత సేవలైన స్వామి వారి నిత్య కల్యాణం, సత్యనారాయణ వ్రతాలు, కోడ మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారి దర్శనానికి దాదాపు 5గంటల సమయం పట్టింది. భారీ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా భక్తులు స్వామి వారి దర్శనం కోసం బారులు తీరారు. దాదాపు 50వేల పైచిలుకు భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# మహిళా శక్తికి చాకలి ఐలమ్మ ప్రతీక

**- జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ బహుజన చైతన్యానికి,మహిళా శక్తికి చాకలి ఐలమ్మ,ప్రతీక అని జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత (రెవెన్యూ) అన్నారు.ఆదివారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత సంబంధిత అధికారులు,టీబిసి జెఎసి నాయకులతో కలిసి పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన గావించి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి,శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ భూమి కోసం భుక్తి కోసం దోపిడి పీడన నుంచి విముక్తి కోసం జరిగిన ఆనాటి సాయుధ రైతాంగ పోరాటంలో దొరల గడీలను చాకలి ఐలమ్మ గడగడలా డించిందన్నారు.చాలా ధైర్యవంతురాలు ఒక బీద పేద మహిళా ఆమె పోరాట పటిమకు మహిళలకు గొప్ప గౌరవం దక్కిందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత మహనీయుల జయంతులు వర్ధంతిలు ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు.టీబిసి జెఎసి రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ కనబర్చిన సాహసాలు వివక్షను ఎదురిస్తూ సాగిన నాటి ఆమె పోరాట స్ఫూర్తి తెలంగాణ సాధన ఉద్యమంలో ఇమిడి ఉందన్నారు.సబ్బండ కులాలు,మహిళల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు దేశానికి ఆదర్శవంతంగా నిలిచాయని హరి అశోక్‌కుమార్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి సాయిబాబా,పిడి డిఆర్డీఏ నరేష్,హౌసింగ్ రాజేశ్వర్,సాంస్కృతిక సారథి కోఆర్డినేటర్ పరుశురాం,టీబిసి జెఎసి జిల్లా మహిళా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి,బిసి హాస్టల్ వార్డెన్ వెంకట్‌రెడ్డి,అధికారులు,బిసి జెఎసి ప్రతినిధులు పాల్గొన్నారు.

# మోడీ చరిష్మా ముందు ఏ కూటమి పనికి రాదు

**- మహారాష్ట్ర అటవీ శాఖ మంత్రి సుధీర్ మునిగంటి వార్**



**వేములవాడ, ప్రభాతవార్త:** భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చరిష్మా ముందు ఏ కూటమి పనికి రాదని మహారాష్ట్ర అటవీ శాఖ మంత్రి సుధీర్ మునుగంటి వార్ అన్నారు. వేములవాడ రాజన్నను దర్శించుకున్న అనంతరం పట్టణంలోని బిజెపి జిల్లా అధ్యక్షుని మినీ రిసార్ట్‌లో బస చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్ని శక్తులు అడొచ్చినా భారత దేశానికి మరోసారి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. అవినీతికి పాల్పడిన వాళ్లందరూ ఇండియా కూటమిలో ఉన్నారని తెలిపారు. బిఆర్ఎస్‌తో బిజెపికి ఎలాంటి సంబంధాలు లేవని అన్నారు. మహారాష్ట్రలో బిఆర్ఎస్‌కు ఒక్క సర్పంచే దిక్కయ్యాడని అన్నారు. ఆ పార్టీకి మహారాష్ట్రలో మనుగడ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామక్రిష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్ తదితరులున్నారు.

# చాకలి ఐయిలమ్మ 38వ వర్ధంతి

**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణ లేబర్ పార్టీ ఆధ్వర్యంలో చాకలి అయిలమ్మ 38వ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక లేబర్ కోర్టు చౌరస్తాలో గల చాకలి అయిలమ్మ విగ్రహం వద్ద చిత్ర పటానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేష్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తెలంగాణ భూస్వాములకు, దొరలకు, అగ్రకుల స్త్రీలకు వ్యతిరేకంగా తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీర వనిత చాకలి అయిలమ్మ అన్నారు. కార్యక్రమంలో నాయకులు గొర్రె అఖిల్ వర్మ, చిట్యాల మోహన్ రెడ్డి, జక్కం కవిత, పొన్నం రహిత, నూనె కనకలక్ష్మి, అరకోటి పద్మ, రజిత, రాజేశ్వరీ, సరోజన, యశోదమ్మ, పెండ్లి కుమారి, విన్నిసా బేగం, హరిదా బేగం తదితరులున్నారు.

